

పెద్ద దోర్నాల మండలంలో ప్రధానంగా పత్తి, మిరప పైర్ల సాగుకు రైతులు మొగ్గు చూపారు. ఐదారేళ్లుగా పత్తిపై ఎర్రనల్లి దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈ ఏడాది కేవలం 700 ఎకరాల్లో మాత్రమే పత్తి సాగు చేశారు. అయితే ఈ ఏడాది కూడా లాభాలేమీ రాలేదు. సుమారు 6,000 ఎకరాల్లో మిర్చి నాట్లు వేశారు. బోర్ల కింద జూలై, ఆగస్టు మాసాల్లో సాగు చేసిన మిరప ఏపుగా పెరిగింది. బాగా కాపుకొచ్చింది. అయితే కాయలు కోసిన తర్వాత 75శాతం తాలుగా మారాయి. దీంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. పండించిన పంట మందులకు, కూలీల ఖర్చుకు కూడా రావని గగ్గోలు పెడుతున్నారు.

ముండ్లమూరు మండలంలో రైతులు సాగు చేసిన మిర్చి తోటలకు తెగుళ్లు సోకి విలవిల్లాడిపోతున్నారు. గతేడాది ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది రెట్టింపు సాగు చేశారు. దాదాపు రబీ, ఖరీఫ్‌లో కలిపి 4,400 ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. కాగా తెగుళ్లు కొంపముంచాయి. ప్రధానంగా ఆకు ముడత, నల్లి, జెమినీ వైరెస్ సోకాయి. తోటలు ఎదుగుదలకు వచ్చి పూత, పింద దశలో ఉన్న తోటలతో పాటు మొదటి కోత దశలో సైతం విపరీతమైన తెగుళ్లు సోకాయి. దిగుబడులు చూస్తే దారుణంగా పడిపోయాయి. దీం తో ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతుల పరిస్థితి కొంత ఇబ్బందికరంగా మారింది.





ముండ్లమూరు మండలం తమ్మలూరులో రైతు సాగు చేసిన మిరప తోటకు సోకిన బొబ్బర తెగులు (ఇన్‌సెట్లో) వేములబండలో నల్లి తెగులు సోకటంతో వదిలి వేసిన మిరప తోట

మిగిలేదేమీ లేదు!

రైతు కంట కన్నీరు	గణనీయంగా తగ్గిన దిగుబడులు, ధరలు
మొదట్లో మిచౌంగ్ తుఫాన్,	మిర్చి సాగు రైతుకు వైరస్ పోటు
ఆపై తెగుళ్లు, చీడపీడల బెడద	అదుపు చేసేందుకు పడరాని పాట్లు
కీలక సమయంలో	దిగుబడి తగ్గిందని రైతుల ఆందోళన
వెంటాడిన వర్షాభావం	మొత్తంగా రూ.400 కోట్లకుపైగా నష్టం

జిల్లాలో రైతులకు ఈ ఏడాది కూడా కడగండ్లు తప్పడం లేదు. భూమిని, రెక్కల కష్టాన్ని నమ్మి సేద్యం బాట పట్టిన అన్నదాతలకు అప్పులు పెరగడం మినహా మిగిలేదేమీ లేకుండా పోతోంది. ఏడాది పొడవునా ఇంటిల్లిపాదీ రెక్కల కష్టం, లక్షల పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారుతోంది. ఒక అంచనా ప్రకారం కీలక పంటలైన మిర్చి, కంది, మినుము, పొగాకులకు సంబంధించి సుమారు రూ.400కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం పైర్లు చివరిదశలో ఉండగా చాలావరకు ఉత్పత్తులు ఇళ్లకు చేరుతున్నాయి. శనగ కొన్ని చోట్ల దెబ్బతినగా కొంతమేర మాత్రం ఫర్వాలేదనిపిస్తోంది. తక్షణ నష్టం కన్నా రావాల్సిన దిగుబడులు రాక అధికంగా నష్టపోతుండగా మిర్చిరైతుకు అపారనష్టం జరిగింది. ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తెచ్చిన అప్పులెలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి.

ఒంగోలు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): జిల్లా రైతాంగానికి ఈ ఏడాది అంతగా కలిసిరాలేదు. ఖరీఫ్, రబీ సీజన్లు రెంటింటినీ తీవ్ర వర్షాభావం వెంటాడింది. ఫలితంగా అధిక వ్యయప్రయాసాలకోర్చి రైతులు పంటలు సాగుచేయాల్సి వచ్చింది. ఖరీఫ్‌లో సాధారణ సాగువిస్తీర్ణం సుమారు 5.42 లక్షల ఎకరాలు కాగా అందులో 3.40లక్షల ఎకరాలలో వివిధ పంటలు సాగు చేశారు. కంది సుమారు లక్ష ఎకరాలలో సాగు కాగా మిర్చి 70వేలు, పత్తి 40వేలు, వరి 20వేల ఎకరాల్లో ఇతర పంటలు వేశారు. ఇక రబీలో చూస్తే తుఫాన్ వచ్చే నాటికి సుమారు రెండు లక్షల ఎకరాలలో పంటలు వేశారు. అందులో పొగాకు సుమారు 60వేల ఎకరాలలో ఉండగా 20వేల ఎకరాలలో వరి, 20వేల ఎకరాలలో మినుము, 20వేల ఎకరాలలో మిర్చి ఇతర పంటలు మిగిలిన విస్తీర్ణంలో ఉన్నాయి. అలా తుఫాన్ నాటికి కంది, మిర్చి, పొగాకు, మినుము, వరి, పత్తి వంటి పంటలు ప్రధానంగా పొలంలో ఉండగా వరుసగా మూడు, నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలతో దాదాపు లక్ష ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంటలు నీటిపాలయ్యాయి. కోత దశలో ఉన్న వరి బాగా దెబ్బతినగా చాలాచోట్ల పొగాకు ఉరకెత్తిపోయింది. తమ తమ స్థాయిలో పలు రూపాల్లో పంటలను కాపాడుకోనే ప్రయత్నం రైతులు చేశారు. దీంతో నష్టం 25శాతం మించి లేదని భావించారు.



దోర్నాలలో తెగులు సోకడంతో తెల్లగా మారిన మిర్చికాయలు

గణనీయంగా తగ్గిన దిగుబడులు, ధరలు

మిరపలో సాధారణంగా వాతావరణం అనుకూలంగా ఉంటే ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. కాని ఇప్పుడు ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయి. గతేడాది ఈ సమయంలో క్వింటాలు ధర రకాన్ని బట్టి రూ.18,000ల నుంచి రూ.24,000ల వరకు పలికింది. ఈ ఏడాది రూ.12,000ల నుంచి 16,000ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది పండిన పంట చాలామంది శీతల గిడ్డంగులలో నిల్వ చేశారు. గిట్టుబాటు ధర లభించకపోయినా ఏసీల ఖర్చు తడిసిమోపెడవుతోందని నష్టాలకు విక్రయిస్తున్నారు. ఏ విధంగా చూసినా మిరప రైతు తీవ్రంగా నష్టపోయారు.

తెగుళ్లు, చీడపీడల దాడి

కాగా తుఫాన్ పోయాక ఒక్కసారిగా పంటలపై చీడపీడల దాడి పెరిగింది. మిర్చిపై ఆకుముడత, కొమ్మతెగులు, జెమిని వైరస్ వంటివి సోకి పైరుగిడస బారి ఎదుగుదల లేకుండాపోయింది. ఉన్న కాయలు రాలిపోయాయి. డిసెంబరు, జనవరిలో వచ్చేకాయలు కీలకం కాగా మొక్కలు ఎదుగుదల ఆగిపోవడంతో సగం దిగుబడి కూడా రాలేదు. అలా సుమారు 50వేల ఎకరాలలో ఎకరాకు రూ.40వేల వంతున చూసినా దాదాపు రూ.200కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇక కంది, మినుము పూత, పిందె రాలిపోయాయి, సాధారణంగా ఎకరాకు ఐదారు క్వింటాళ్లు వచ్చేవి ప్రస్తుతం రెండు క్వింటాళ్లు మించి రావడం లేదు. ఎకరాకు కందిలో రూ.20వేలు వంతున రూ.50వేల ఎకరాలకు చూసినా రూ.100 కోట్లు, మినుములో ఎకరాకు రూ.30వేల వంతున చూసినా 20వేల ఎకరాలలో రూ.60కోట్లు నేరుగా రైతులు నష్టపోయారు. ఇక పొగాకులో ముదురు తోటల్లో రెండుకొట్లు(ఆకు రెలుపు) నష్టం జరగ్గా ఎకరాకు రెండు క్వింటాళ్ల వంతున సుమారు 20వేల ఎకరాల్లో నష్టం జరిగింది. అలా పొగాకు రైతులు దాదాపు రూ.50 కోట్ల మేర నష్టపోయారు. ఇక పంటల రక్షణ కోసం కూడా భారీగా రైతులు వ్యయం చేయాల్సి వచ్చింది.

తోట చూస్తే బాధగా ఉంది



ఈ ఏడాది నాలుగు ఎకరాల్లో మిర్చి తోట సాగు చేశాను. తేజా రకాన్ని ఎంచుకోవటం జరిగింది. అయితే ఇప్పటికే ఎకరానినికి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. ఇంకా మొదటి కోత కోయకుండానే తోటంతా తెగులు సోకింది. పెట్టుబడి ఎలా తీర్చాలో అర్థం కావటం లేదు.

- సాధు ఆదిరెడ్డి, మిర్చి రైతు, ఉమామహేశ్వరఅగ్రహారం

కొంపముంచాయి



ఈ ఏడాది ఐదు ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశాను. ఎకరానికి రూ.1.50లక్షల వరకు పెట్టుబడులు పెట్టాను. తీరా పూత, పిందె దశలో వచ్చేసరికి నల్లి, బొబ్బర తెగుళ్లు సోకాయి. దీంతో మిరప చెట్టు అంతా వడబడిపోయింది. పూత, పిందె పూర్తిగా రాలిపోయాయి. పంట కోసం తెచ్చిన అప్పలు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదు.

- కాసా అంజిరెడ్డి, మిర్చి సాగు రైతు, తమ్మలూరు



పల్స్‌పోలియో ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

నేడు పల్స్ పోలియో

- జిల్లావ్యాప్తంగా 1,840 బూత్‌లు ఏర్పాటు
- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2 : జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్‌పోలియోపై అవగాహన కల్పించేందుకు శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లావ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు సుమారు 2.40లక్షల మంది ఉన్నారని, అందుకోసం 1,840 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 7,500 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మొబైల్ బృందాలతోపాటు 48 ట్రాన్సిట్ బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నాయని తెలిపారు. ఆదివారం కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని, సోమ, మంగళవారాల్లో మిగిలిపోయిన పిల్లలకు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాలు, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ల వద్ద మొబైల్ టీంల ద్వారా చుక్కలు వేయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఆంధ్రకేసరి విద్యాకేంద్రం వద్ద ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోలాహం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

ఒంగోలు(విద్య), మార్చి 2: జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 18,128 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 19,082 మంది హాజరుకావాల్సి ఉండగా 954 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 16,479 మందికిగాను 15,846 మంది హాజరు కాగా 633మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2,603 మంది గాను 2,282 మంది హాజరు కాగా 321 మంది గైర్హాజరయ్యారు. నిమిషం లేటైనా పరీక్షకు అనుమతించలేదు. విద్యార్థులు ఉదయం 8.30కు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగింది. ఆర్ఐవో, డీఐఈవో, డీఈసీ సభ్యులు ఎనిమిది కేంద్రాలు, స్క్వాడ్ అధికారులు 42 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

లోకేష్ పర్యటనపై తర్జనభర్జన

- 7వతేదీ నుంచి షెడ్యూల్
- శివరాత్రితో ఇబ్బంది అంటున్న నేతలు



(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలో వాయిదాపడిన లోకేష్ శంఖారావం కార్యక్రమం నిర్వహణపై టీడీపీలో తర్జనభర్జనలు ప్రారంభమయ్యాయి. ఈనెల 7వ తేదీ నుంచి కార్యక్రమం ఉంటుందని శనివారం లోకేష్ కార్యాలయం నుంచి జిల్లాలోని కొందరు నాయకులకు సమాచారమందింది. గతంలో ప్రకటించిన ప్రకారం ఎర్రగొండపాలెం నుంచే కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అయితే 8వ తేదీ శివరాత్రి పండుగ కావున ఇబ్బందని మరోతేదీకి మార్చాలని స్థానిక నేతలు సూచించినట్లు తెలిసింది. వైపాలెం నియోజకవర్గం శ్రీశైలానికి దగ్గర కావటంతో శివరాత్రి తర్వాత కార్యక్రమం పెట్టుకోవాలని ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు సూచించినట్లు తెలిసింది. గిద్దలూరు ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జి నారాయణరెడ్డిలు కూడా అదే సమాచారం పార్టీకి ఇచ్చినట్లు తెలిసింది.



గాడిపర్తివారి పాలెం హైస్కూల్‌లో అధికారులు, టీచర్లపై మండి పడుతున్న ప్రవీణ్ ప్రకాష్

ప్రమోషన్లు కావాలని వస్తారు.. పని మాత్రం చేయరు..!

అధికారులు, టీచర్లపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మండిపాటు

చీమకుర్తి మండలం రిమోట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

చీమకుర్తి, మార్చి 2: 'జీతాలు, ప్రమోషన్లు, అవార్డులు కావాలని నా వద్దకు వస్తారా.. పని మాత్రం చేయరా..? ట్యాబులు పనిచేయకపోతే పట్టించుకోరూ, సిలబస్ పూర్తికాకుండానే పరీక్షలు నిర్వహిస్తారు.. అయినా పర్యవేక్షణాధికారులు మాత్రం పట్టించుకోరు.. పిల్లల చదువులు ఏమాత్రం బాగా సాగటం లేదు. ఈ తప్పులకు ఎవరిని బాధ్యులు చేయాలి, ఎలాంటి శిక్షలు విధించాలి' అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అటు విద్యాశాఖాధికారులు, ఇటు టీచర్లపై మండిపడ్డారు. శనివారం చీమకుర్తి మండలంలో ఆయన ఆకస్మిక తనిఖీల పర్వం ఆద్యంతం ఉత్కంఠభరితంగా, అధికారులు, టీచర్లను బెంబేలెత్తించే విధంగా సాగింది. ప్రతి శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రవీణ్ ప్రకాష్ నిర్వహిస్తున్న పాఠశాలల తనిఖీల్లో భాగంగా ఈ శనివారం ఒంగోలు డివిజన్‌లో చీమకుర్తి ఎమార్సీకి వస్తారని ముందుగా సమాచారం అందింది. కానీ మండలంలో చిట్టచివరన రిమోట్ ఏరియాలో ఉన్న ఇలపావులూరు, గాడిపర్తివారిపాలెం, గోనేపల్లివారిపాలెం పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో సుభద్ర, డిప్యూటీ డీఈవో అనితారోజ్, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శివాజీ ఉన్నారు. తొలుత ఇలపావులూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(హెచ్‌డబ్ల్యూ)ను తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్‌బుక్‌ని పరిశీలించారు. ఎఫ్ఏ-4కు పూర్తి కావాల్సిన లెక్కల సిలబస్ పూర్తికాకుండానే పరీక్షలు నిర్వహించటంపై అక్కడ మహిళా టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎంఈవోని వివరణ అడగ్గా తాను ఇటీవల రివ్యూ నిర్వహించినపుడు సిలబస్ పూర్తయిందని టీచర్ చెప్పారని జవాబిచ్చారు. మీకు అబద్ధం చెప్పారా.. అయితే నేను జిల్లా దాటిపోయేలోపు ఈ విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తర్వాత గోనేపల్లివారిపాలెం పాఠశాలను సందర్శించారు. అక్కడ టీచరు ఒకరే ఉండటంపై అధికారులను ప్రశ్నించారు. అక్కడ నుంచి గాడిపర్తివారిపాలెం హైస్కూల్ని తనిఖీ చేశారు. పిల్లలు భోజనం తర్వాత చేతులు కడుక్కునే వాష్‌బేషిన్ తరగతి గదిలో ఉండటాన్ని చూసి ఆశ్చర్యపోయారు. నాడు-నేడు కింద రూ.40లక్షలకుపైగా నిధులు మంజూరు చేస్తే దీనిని ఫిట్ చేయలేకపోయారా... ఇంజనీర్లు ఏం చేస్తున్నారు అంటూ మండిపడ్డారు. ట్యాబుల వినియోగంపై ప్రశ్నించగా అవి పనిచేయటం లేదని విద్యార్థులు జవాబిచ్చారు. దీనిపై హెచ్‌ఎం, టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైస్కూల్లో పది మంది టీచర్లు ఉండగా విద్యార్థులు 150మంది మాత్రమే ఉండటం ఏమిటని ప్రశ్నించారు.

వైసీపీ నేతల వింత పోకడ

మహీధర్‌రెడ్డిని కలిశారు.. మద్దిశెట్టి, సుధాకర్‌బాబులను వదిలేశారు

ఆ పార్టీ శ్రేణుల్లోనే అసంతృప్తి, అనుమానాలు

చెవిరెడ్డి తీరుపైనా అసహనం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధికార వైసీపీ అధిష్ఠానం అనుసరిస్తున్న వ్యవహారశైలి ఆ పార్టీశ్రేణుల్లోనే తీవ్రమైన అనుమానాలు, అసంతృప్తికి కారణమవుతోంది. టికెట్ లేదు, పార్టీ పదవి లేదు పొండి అంటూ బయటకు పంపిన నేతల్లో కొందరి ఇళ్లకు అగ్ర నేతలు క్యూకట్టడం, కొందరి గురించి పట్టించుకోకపోవటం అందుకు కారణమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటికి ముగ్గురు ఎమ్మెల్యేలకు వారి స్థానాల్లోనే గాక వేరేచోట కూడా పోటీకి అవకాశం ఇవ్వకుండా జగన్ పక్కనబెట్టారు. అందులో ఒకరైన కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డిని కలిసేందుకు శనివారం అరడజను మందికిపైగా ముఖ్యనాయకులు ఆయన ఇంటికెళ్లారు. కానీ దర్శి ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలు వేణుగోపాల్, సుధాకర్‌బాబులను కనీసంగా పట్టించుకున్న దాఖలాలు లేవు. వీరిలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టినైతే మీరు దర్శిలో పార్టీకి సహకరించాలని అడిగిన నాథుడే లేరు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలకు వేరే స్థానాల్లో పోటీకి అవకాశం ఇచ్చిన జగన్ దర్శి, ఎస్ఎన్‌పాడు, కందుకూరు ఎమ్మెల్యేలకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. వారి స్థానాలతోపాటు ఎంపీ అభ్యర్థులు కూడా ప్రచార కార్యక్రమంలోకి వచ్చారు. పైగా 10వ తేదీ మేదరమెట్ల సమీపంలో సిద్ధం సభను ప్రతిష్ఠాత్మకంగా జరపాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా శనివారం సిద్ధం సభ నిర్వహణపై ఒంగోలులో సమావేశం పెట్టిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అనంతరం మాచవరం వెళ్లి ఎమ్మెల్యే మహీధరరెడ్డిని కలిశారు. ఆయన ఒక్కడే కాకుండా నెల్లూరు జిల్లాలో మంత్రిగా ఉన్న గోవర్ధనరెడ్డిని, నెల్లూరు ఎంపీ ఆదాలని, మధుసూదన్ యాదవ్, ఎంపీ బీద తదితరులను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. మహీధరరెడ్డితో కాసేపు ఏకాంతంగాను, తర్వాత అందరి సమక్షంలోను సాయిరెడ్డి మాట్లాడారు. పార్టీకోసం పనిచేయండి, మీకు మంచి భవిష్యత్తు ఉంటుందంటూ వీరు తొలుత చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత అభ్యర్థుల్లో చేర్పులు, మార్పులు ఉండొచ్చు కదా అని కూడా ఆయనతో అన్నట్లు తెలిసింది. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి పోటీచేయబోతున్నందున ఆయన కొద్దిసేపు ప్రత్యేకంగా కూడా మహీధరరెడ్డితో మాట్లాడారు. తన మనసులోని బాధను మహీధరరెడ్డి సూటిగానే వ్యక్తం చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ప్రజలతో తనకున్న అనుబంధాన్ని, తన కుటుంబ అనుబంధాన్ని విస్మరించటాన్ని ఏ రకంగా చూడాలని కూడా ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే తన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై మహీధరరెడ్డి చిక్కడు దొరకడు అన్న చందంగానే సమాధానాలు చెప్పినట్లు తెలిసింది.



కందుకూరులో మహీధర్‌రెడ్డిని కలిసి వస్తున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి తదితరులు

కనిపించని ఆ ఇద్దరు

ఇదే సమయంలో జిల్లాలోని దర్శి, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలను నాయకత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. సిద్ధం సభ నేపథ్యంలో వారితో కూడా మాట్లాడాలన్న ఆలోచన కూడా చేసిన దాఖలాలు లేవు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, ఆయన అనుచరులైతే ఈ విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పోటీ చేయబోతున్న అభ్యర్థికానీ రాష్ట్ర నాయకులు కానీ మద్దిశెట్టిని దర్శి వెళ్లి పార్టీకోసం పనిచేయమని కోరిన దాఖలాలు లేవు. సిద్ధం సభ కోసమైనా ఆయన్ను పిలిచి మాట్లాడాలన్న ఆలోచన కూడా చేసినట్లు కనిపించలేదు. అదే సమయంలో తనను తప్పించినా రాష్ట్ర పార్టీకి టచ్‌లోనే ఉన్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబును కూడా పట్టించుకోకపోవటం విశేషం. ఆరంభంలో మంత్రి నాగార్జున సుధాకర్‌బాబుకు ఫోన్ చేయటం ఆయన ముక్తసరిగా సమాధానం చెప్పటం జరిగింది. నియోజకవర్గంలో ఇంతవరకు మంత్రి నాగార్జునతో పాటు ఒక్క కార్యక్రమంలోను పాల్గొనలేదు. చివరికి శనివారం విజయసాయిరెడ్డితో సహా ఇంతమంది నాయకులు వచ్చినా కార్యక్రమంలో ఆయన కనిపించలేదు. ఈ సమావేశానికి ఆయన్ను, మద్దిశెట్టిని పిలిచిన దాఖలాలు కూడా లేవు. శనివారం ఒంగోలు వచ్చిన నాయకులు అల్లంత దూరంలో ఉన్న మహీధర్‌రెడ్డి ఇంటికి క్యూ కట్టారే కానీ వీరిద్దరినీ కనీసం సంతృప్తి కోసమైనా కలిసే ప్రయత్నం జరగలేదు. అలాగే ఇప్పటివరకు పర్చూరు ఇన్‌చార్జిగా ఉండి ప్రస్తుతం ఆ పదవి నుంచి తొలగించబడి అసంతృప్తితో ఉన్న ఆమంచిని కూడా అధిష్ఠానం పట్టించుకోలే దు. మిగతా వారిని వదిలేసి కేవలం ఒక సామాజికవర్గం నాయకుని కోసమే అధిష్ఠానం పనిచేస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆ పార్టీ శ్రేణులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

చెవిరెడ్డి పోకడపైనా అనుమానాలు

ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా జగన్ నిర్ణయించిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి వ్యవహారశైలిపై కూడా ఆ పార్టీ శ్రేణులు ముఖ్యంగా ద్వితీయశ్రేణి నాయకత్వం అనుమానాలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎంపీగా పోటీచేస్తున్న చెవిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థుల చుట్టూ తిరుగుతున్నారే తప్ప పార్టీలోని ఇతర నాయకులను పట్టించుకోవటం లేదన్న అసంతృప్తి ప్రారంభమైంది. అదే సమయంలో టికెట్ లభించని ఎమ్మెల్యేలు మద్దిశెట్టి, సుధాకర్‌బాబుల మద్దతు పొందేందుకు కూడా ఆయన పెద్దగా ప్రయత్నించలేదని తెలుస్తోంది. మహీధర్‌రెడ్డి వద్దకు అంతమంది నాయకులు క్యూ కడితే ఇక్కడ పోటీలో ఉన్న చెవిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిని తప్ప ఎవరినీ కన్నెత్తిచూడకపోవటం చర్చగా మారింది. ఇటీవల ఆయన ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశమై మీకు రాష్ట్రపార్టీ ఇచ్చే సహకారానికి అతీతంగా తనవంతు ఆర్థిక తోడ్పాటునిస్తానని చెప్పినట్లు సమాచారం. అందులో భాగంగా కొంతమొత్తాన్ని ముందస్తుగా కూడా వారికి పంపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన విజయవాడ నుంచి రావటం పోవటం వస్తేగిస్తే ఎమ్మెల్యే అభ్యర్థులతో మాట్లాడుకోవటం తప్ప బలమైన ఇతర నాయకుల వైపు కూడా కన్నెత్తి చూడలేదు. దీంతో భవిష్యత్తులో కూడా చెవిరెడ్డి పంథా ఇలానే ఉంటుందని తమకెలాంటి గుర్తింపు ఉండదని కిందిస్థాయి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

వైసీపీ పాలనలో

దళితులకు తీరని ద్రోహం

● టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బీఎస్



కరపత్రాలను అందజేస్తున్న విజయ్‌కుమార్

మద్దిపాడు, మార్చి 2: వైసీపీ పాలనతో దళితులకు తీరని ద్రోహం జరిగిందని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బీఎస్.విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం గుండ్లాపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో బీఎస్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి దళితుల పట్ల వివక్షత చూపుతున్నారన్నారు. దళితులకు అందించే 28 పథకాలను ఆయన రద్దు చేశారని ఆరోపించారు. సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల సుధాకర్, పోకూరి శ్రీనివాసరావు, నరసింహారావు, టీవీ. వెంకటసుబ్బారావు, శ్రీధర్, దేవబత్తిన ప్రసాద్, కాకర్ల విజయకుమార్, జనసేన మండల అధ్యక్షుడు నున్న బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు సభ్యత్వం ఇవ్వాలి



అభివాదం చేస్తున్న యానాది సంఘ నాయకులు

ఒంగోలు(కల్చరల్), మార్చి 2: మోపాడు ముచ్చుపాద గిరిజన మత్స్యకార సహకార సంఘంలో యానాదులకు సభ్యత్వం కల్పించాలని యానాది సంఘాల మహాకూటమి డిమాండ్ చేసింది. శనివారం ఒంగోలులోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహాకూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ మోపాడు ముచ్చుపాద గిరిజన మత్స్యకార సహకార సంఘంలో కేవలం 17 మంది యానాదులకే సభ్యత్వం ఉందన్నారు. అయితే యానాదులు చేపల వేట ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి స్కిల్‌టెస్ట్ నిర్వహించి లైసెన్స్‌లు మంజూరు చేసి సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై న్యాయస్థానాలు సైతం తమకు అనుకూలంగా తీర్పునిచ్చినా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మత్స్యశాఖ అధికారులు తమకు న్యాయం చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్లూరు లక్ష్మయ్య, రాపూరు శ్రీనివాసులు, చలంచర్ల ప్రసాదు, జయం కనకయ్య, రాపరిజ చంద్రమౌళి, సవరం రాజేష్, సుజాత, సవరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీపీ ఫెలో పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్(ఏబీపీ) ఫెలో (కంప్యూటర్ ఆపరేటర్) పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ పోస్టుకు ఎంపికైన వారు యర్రగొండపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏబీపీ కింద డేటా ఎంట్రీ, డేటా వ్యాలిడేషన్, డేటా ఇవాల్యుయేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ పోస్టుకు పోస్టుగ్రాడుయేషన్ విద్యార్హతలతో పాటు వివిధ నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ఓపెన్ కేటగిరిలో కాంట్రాక్టు పద్ధతిలో నెలకు రూ.55వేలు గౌరవ వేతనం ఇస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 11వతేదీ సాయంత్రం ఐదు గంటల లోపు స్థానిక కలెక్టరేట్‌లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ కోరారు.

టెట్‌కు 477 మంది హాజరు

ఒంగోలు(విద్య), మార్చి 2 : ఒంగోలు నగరంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీటెట్)కు శనివారం 477 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ తెలిపారు. ఉదయం సెషన్‌లో పరీక్షకు 390 మందికి 335 మంది హాజరు కాగా 55 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు 150 మందికి 142 మంది హాజరు కాగా ఎనిమిది మంది గైర్హాజరయ్యారు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

సమానత్వం కోసం ఉద్యమించాలి



మాట్లాడుతున్న రమాదేవి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు సమానత్వం కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. ఒంగోలులోని హర్షిణి డిగ్రీ కాలేజీలో శనివారం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. 1910లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగిన సందర్భంలో మహిళలతో పాటు పురుషులు కూడా పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు, ప్రదర్శనలలో పాల్గొని స్త్రీ, పురుష సమానత్వం కోసం ఉద్యమించారన్నారు. ఆ ఉద్యమాల ఫలితంగానే ఓటుహక్కు సాధించడమే కాక విద్య, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికలు అనేక అంశాల్లో మహిళా రిజర్వేషన్ సాధించామన్నారు. కంకణాల రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు కోసం కృషి చేయండి

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ● పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 2: ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇకపై ప్రతి నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఇప్పటికే ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డివిజన్, బూత్, క్లస్టర్ వారీగా ప్రతి రోజు ఆయా ప్రాంతాల్లో పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ మరోసారి అబద్ధాలతో ముందుకు వెళుతుందని, వాటిని దీటుగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రజా సమస్యలు తెలుసుకోవాలని, ప్రజలు ఆశించిన సంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని ఓటర్లకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన కూటమిలో భాగంగా ముందుకెళుతున్న క్రమంలో అందరినీ కలుపుకుని ముందుకెళ్లాలని, అలాగే అందరి జెండా, అజెండా టీడీపీ గెలుపే లక్ష్యంగా ఉండాలన్నారు. అందుకోసం తాను కూడా ప్రతిరోజు ప్రతి డివిజన్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజల ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్లలో వైసీపీ సైకో ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాలను రద్దు చేసిన విషయాన్ని వివరించాలన్నారు. అందుకోసం గ్రామ, మండల, డివిజన్‌లలోని నాయకులు పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంతేగాకుండా మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించాలని తెలిపారు. ఇప్పటికే ప్రజలు తెలుగుదేశం పార్టీ పక్షాన ఉన్నారని వివరించారు. బూత్‌ల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ఏఎంసీ వజీఈ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బండారు మదన్, రైతు నాయకులు పోలవరపు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని తదనుగుణంగా విధులను బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో శనివారం సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ ప్రక్రియ మొదలు నుంచి కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు ఎన్నికల నియమావళిని అమలు చేయడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం చాలా కీలకమైందన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైందని ఆయన చెప్పారు. ఎన్నికల సిబ్బంది, అధికారులందరూ కూడా చట్ట ప్రకారం నియమితులవుతారనే విషయాన్ని గుర్తుంచుకొని విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు, ఏ చిన్న సందేహం ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ తమ బృందాల్లోని అధికారులను ఎన్ని కలకు పూర్తి స్థాయిలో సంసిద్ధం చేసేలా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు ఎక్స్‌పెండిచర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణపై రూపొందించిన ఆర్వో బుక్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ నుంచి చేపట్టాల్సిన విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డీఆర్వో శ్రీలత, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలత రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

రాబోయేది తెలుగుదేశం-జనసేన ప్రభుత్వమే

● ఎమ్మెల్యే డాక్టర్ స్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు, మార్చి 2 : రాబోయేది తెలుగుదేశం-జనసేన ప్రభుత్వమేనని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం టంగుటూరు జాతీయ రహదారిలో ఐవోసీ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కంపెనీ ఆవరణలో శనివారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 8న టంగుటూరులో జరిగే శంఖారావం సభ కొండపి నియోజకవర్గానికి విజయ శంఖారావం కావాలని అభిలషించారు. కొండపి నియోజకవర్గంలో యువగళం అద్భుతంగా నిర్వహించామని, రెట్టించిన ఉత్సాహంతో శంఖారావం సభను విజయవంతం చేయాలని అన్నారు. శంఖారావంకు సంబంధించి మెటీరియల్ వచ్చిందని, దానిని ప్రతి ఇంటికీ అందజేయాలన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలకు తాగునీరు అందించలేని మంత్రి సురేష్ కొండపిలో ఏదో సాధిస్తాడని అనుకోవద్దని, ఆయన ఇప్పటి వరకు ఎర్రగొండపాలెం, సంతనూలపాడులో పోటీ చేసి ఇప్పుడు కొండపి వచ్చాడని, అంతపనిమంతుడైతే ఒకచోటే ఉండేవాడు కదా అని ఎమ్మెల్యే అన్నారు. ఎర్రగొండపాలెంలో ఐదేళ్ల కాలంలో చేసింది ఏదీ లేదని, నీళ్ల తోలిన కాంట్రాక్టర్లు డబ్బుకోసం విలవిల్లాడుతున్నారని, వారికి ప్రభుత్వం నుంచి నిధులు ఇప్పించలేని మంత్రి ఇక్కడ చేసేదీ అదేనన్నారు. ఇప్పటికు ఎర్రగొండపాలెం ప్రజలు మా ఎమ్మెల్యే కనిపించ డం లేదని అక్కడ పోస్టర్లు వేశారని తెలిపారు. ఎన్నికలు దగ్గరకు పడుతున్నందున పోలీసులు బైండోవర్ కేసులు పెడతామని పోలీస్ స్టేషన్‌కు రమ్మంటారని, తనకు తెలియకుండా తెలుగుదేశం కేడర్ ఎవ్వరూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లవద్దన్నారు. శంఖారావం సభకు గ్రామాల నుంచి మహిళలను అధిక సంఖ్యలో తరలించాలని, ఆ వైపుగా కృషి చేయాలని గ్రామీణ నాయకులకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త రోజుకు కనీసం 2గంటల సమయం పార్టీ ప్రచారానికి వినియోగించాలని సూచించారు. శంఖారావం సభ 8వ తేదీకి వాయిదా పడిందని, సభ విజయవంతానికి అందరూ కష్టపడి పని చేయాలని కోరారు. సూపర్‌సిక్స్ పథకాలు గ్రామాల్లో ఇంటింటికీ విస్తృతంగా ప్రచారం చేయాలని, వీటి గురించి ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో అందరం సమష్టిగా కృషి చేసి నియోజకవర్గంలో స్వామిని మరో సారి ఎమ్మెల్యేను చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అడకా స్వాములు, టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ, మర్రిపూడి పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, పోకూరి రవిబాబు, వి.సింగయ్య, నర్సారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించకుంటే అపరాధ రుసుం : డీటీసీ

ఒంగోలు క్రైం, మార్చి2: వాహనదారులు త్రైమాసిక పన్నులు(క్వార్టర్‌ట్యాక్స్) చెల్లించకపోతే అపరాధం రుసుం తప్పదని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల పేర్కొన్నారు. పన్ను చెల్లించకుండా వాహనాలు రోడ్ల మీద తిరుగుతూ తనిఖీలలో పట్టుబడితే 200 శాతం అపరాధ రుసుం తప్పకుండా చెల్లించాలని స్పష్టం చేశారు. రహదారి నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనచోదన చేసేవారు ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ కలిగి ఉండాలని సూచించారు. బైక్ నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్‌బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అధిక లోడుతో వాహనచోదన, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని శనివారం ఓ ప్రకటనలో కోరారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కందుల కొనుగోళ్లను ప్రారంభిస్తున్న అధికారులు

కొండపి, మార్చి2: కొండపి పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌బీకేలో కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం అధికారులు ప్రారంభించారు. రైతులు తమ కందులను కేంద్రంలో అమ్ముకుని గిట్టుబాటు ధరలు పొందాలని ఈసందర్భంగా ఏవో విజయకుమార్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సలహామండలి చైర్మన్ అరికట్ల హరినారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.వి.చలపతిరావు, వీఆర్వో నేతి రామకృష్ణ, పీఏసీఎస్ సీఈవో ఎన్. పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

ఏడుగురు డీఎస్సీ-2008 అభ్యర్థులకు ఉద్యోగాలు

ఒంగోలు(విద్య), మార్చి 2: జిల్లాలో డీఎస్సీ-2008 అభ్యర్థుల్లో అర్హులైన ఏడుగురిని సెకండరీ గ్రేడ్ టీచర్లుగా కాంట్రాక్టు విధానంలో మినిమం టైం స్కూలులో నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి డి. సుభద్ర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఎస్సీ-2008 అభ్యర్థుల్లో 54 మంది అర్హులకు గతంలో ఉద్యోగాలు ఇవ్వలేదు. తాజాగా వీరిని గుర్తించి వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో జిల్లాకు చెందిన తొమ్మిది మంది అభ్యర్థులు ఉన్నారు. వీరి పేర్లతో సహా ఉటంకిస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే వారిలో ఒకరు రాకపోవడంతో ఎనిమిది మందికి మాత్రమే నియామకపు ఉత్తర్వులు సిద్ధం చేశారు. వీరిలో ఒకరు కూడా అవసరమైన సర్టిఫికెట్లు చూపించకపోవడంతో మిగిలిన వారికి నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సుభద్ర తెలిపారు. తగిన సర్టిఫికెట్లు చూపిస్తే ఆ ఒక్కరికి కూడా నియామకపు ఉత్తర్వులు ఇస్తామన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించాలి



డీఈవో సుభద్రకు బొకే అందజేస్తున్న ప్రతినిధులు

ఒంగోలు(విద్య), మార్చి 2: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాలతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. శనివారం ఒంగలులో డీఈవో సుభద్రను కలిసి బొకే అందజేసి సమస్యలను విన్నవించారు. స్కూలు అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించడంతో పాటు పలు రకాల సమస్యలను డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీఈవో ఉద్యోగులకు ఉపయోగపడే ఏటీఎం పౌచులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అనితరోజ్, ఏడీ వాణిసురేఖ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేవీజీ.కీర్తి, ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్, ఆంజనేయులు, ఐపియా కౌన్సిలర్ పీవీ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు ఎస్‌ఐ మహేష్ బాధ్యతల స్వీకరణ

మద్దిపాడు, మార్చి 2: మద్దిపాడు ఎస్‌ఐగా వెలగా మహేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఒంగోలు దిశ పోలీస్‌స్టేషన్ నుంచి ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మహేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలపై కఠినంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ కోరారు. శనివారం తాడేపల్లిలో ఉన్న త విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డిని కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. పీజీ క్లాసుల్లో డిపార్ట్‌మెంట్లు వారీగా ప్రొఫెసర్లను నియమించడంతో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను వెంటనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా విద్యార్థి యువత చిరకాలకాంక్ష అయిన విశ్వవిద్యాలయానికి హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ ఒంగోలు అధ్యక్షుడు కృష్ణ, సూర్యప్రకాష్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు తహసీల్దార్‌గా అనురాధ

మద్దిపాడు, మార్చి 2: మద్దిపాడు తహసీల్దార్‌గా పి.అనురాధ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కాగా కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పోరాటాలకు ఐక్యంగా ముందుకు రావాలి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో జరిగే పోరాటాలకు ఐక్యంగా ముందుకు రావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులు 16 రోజుల సమ్మె పోరాట ఫలితంగా కనీస వేతనం రూ.21వేలు, సంక్రాంతి కానుక రూ.1000, చనిపోయిన కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు, రిటైర్డ్‌మెంట్ 10 సంవత్సరాలు నిండితే రూ.75వేలు ఇచ్చేలా సాధించుకున్నట్లు చెప్పారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలన్నారు. వర్కింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె.స్వామ్రాజ్యం, కె.గోపి, రత్నకుమారి, టి.మహేష్, శ్రీనివాసులు, ఎస్‌డీ.హుస్సేన్, టి.విజయ, కాకుమాను వెంకటేశ్వర్లు, నూగుతోటి వెంకటేశ్వర్లు, పోకల కోటేశ్వరరావు, శ్రీదేవి, శ్రీలక్ష్మి, ఎం.బాబు, దివ్య, కె.వంశీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శుభ్రతకు ప్రాధాన్యం



పుస్తకాలను శుభ్రపరుస్తున్న సిబ్బంది

ఒంగోలు(కల్చరల్), మార్చి 2: పరిశుభ్రమైన వాతావరణం ఉన్నప్పుడే పాఠకులు ప్రశాంతంగా చదువు కోగలుగుతారని, అందుకే తాము గ్రంథాలయ శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఒంగోలులోని జిల్లా గ్రంథాలయ ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పేర్కొన్నారు. శనివారం మనం మన గ్రంథాలయం పేరిట గ్రంథాలయంలోని పత్రిక విభాగం, పుస్తక విభాగం, రెఫరెన్స్, కంప్యూటర్ విభాగాలలోని పలు అలమరాలను శుభ్రపరిచి పుస్తకాలను వరుస క్రమంలో ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కె.సంపూర్ణమ్మ, ఎం.శ్రీనివాసులు, ఎస్.అనిల్, స్మైలీ, ఎం.శివకుమారి, కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

8న మహిళా దినోత్సవం

ఒంగోలు(కల్చరల్), మార్చి 2: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన మేలుకో పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళావేదిక అధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఆరోజు సాయంత్రం 6 గంటల నుంచి జరిగే కార్యక్రమంలో ప్రముఖ కోలాట శిక్షకులు నందవరపు జాన్‌సాహెబ్‌కు సన్మానంతో పాటు పలువురు మహిళలకు సత్కారాలు చేస్తామన్నారు. కనుక మహిళా సంఘ ప్రతినిధులు, కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు మ్యూజిక్ ప్లాజా ప్రారంభం

ఒంగోలు(కల్చరల్), మార్చి 2: ఒంగోలులో తొలిసారిగా మ్యూజిక్ ప్లాజా ప్రారంభిస్తున్నట్లు భాస్కర్‌శ్రీ బీఏఎస్‌కేఆర్ మ్యూజిక్ ప్లాజా ప్రతినిధి, ప్రముఖ గాయకుడు డి.కోటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక తాతా బిల్డింగ్స్ ఎదురు ఏర్పాటు చేసిన మ్యూజిక్ ప్లాజా ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అనేకమంది గాయకులు మ్యూజిక్ ట్రాక్స్‌పై పాడుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అటువంటి వారు తమ మ్యూజిక్ ప్లాజాలో నిత్యం ప్రాక్టీసు కోసం, కార్యక్రమాల సమయంలో రిహార్సల్ చేసుకోవటానికి అనువైనవిధంగా రూపొందించామన్నారు. కనుక కళాకారులు, గాయకులు, సంగీతాభిమానులు ప్రారంభకార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

మొక్కలను నాటిన విద్యార్థులు



మొక్కను నాటుతున్న విద్యార్థులు

ఒంగోలు(విద్య), మార్చి 2: ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వెంగముక్కలపాలెంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం రహదారుల వెంట మొక్కలు నాటారు. స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్‌పై అవగహన కల్పించారు. కార్యక్రమంలో క్విస్ విద్యా సంస్థల ఫౌండర్ చైర్మన్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి, ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి, సైకాలజీ కౌన్సిలర్ అనిల్‌కుమార్, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు విధిగా చుక్కల మందు వేయించాలి

తల్లిదండ్రులకు వైద్యాధికారుల పిలుపు

నేడు పల్స్‌పోలియో

ఒంగోలు(రూరల్), మార్చి 2: పల్స్‌పోలియో కార్యక్రమం ఆదివారం జరుగుతుందని, సిబ్బంది విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సుందర్‌ప్రసాద్ కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఒంగోలు మండలం కరవది పీహెచ్‌సీలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక పీహెచ్‌సీ పరిధిలో 1855మంది చిన్నారులకు పల్స్‌పో లియో చుక్కలు వేయాలన్నారు. మండలంలో మొత్తం 22కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారని, రైల్వేస్టేషన్, అలాగే ఇటుకబట్టీల ప్రాంతాల్లో కూడా పకడ్బందీగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పక చుక్కల మందు ఇప్పించాలని చెప్పారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వాణి,హెచ్‌ఈవో కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ మాధవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్ ఆనంద్‌మోహన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆసుపత్రిలో పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మండలంలో 37 మొబైల్ వాహనాల్లో 5,692 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ వినీలాచౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపిలో..

కొండపి: చిన్నారులందరూ తప్పనిసరిగా పోలియో నివారణకు ఆదివారం రెండు చుక్కలు నోటిద్వారా వ్యాక్సిన్ వేయించుకోవాలని ఎంపీడీవో నాగమణి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం జరగనున్న నేపథ్యంలో శనివారం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు మందును చిన్నారులు మింగాలన్నారు. పెట్లూరు పీహెచ్‌సీ వైద్యులు పి. అనూష, ఐ. ప్రియాంక మాట్లాడుతూ అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రధానమైన కూడళ్ల, స్కూళ్ల వద్ద పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ర్యాలీలో పెట్లూరు పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈవో ఎం. రవిబాబు, ఎంఈవో-2 పి. రమారావు, కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.సుబ్బారావు, వైద్య సిబ్బంది ఎం.నరసింహం, ఒ.కాంతారావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థుల ర్యాలీ



సింగరాయకొండలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది

సింగరాయకొండలో..

సింగరాయకొండ: ఐదేళ్లలోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పీహెచ్‌సీ వైద్యుడు చైతన్య సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రి నుంచి కందుకూరు రోడ్డు కూడలి వరకూ విద్యార్థులతో కలిసి పల్స్ పోలియో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న పోలియో చుక్కలు కార్యక్రమంలో 4,639 చిన్నారులకు వ్యాక్సిన్లు వేయటానికి టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో మొబైల్ టీంల ద్వారా పోలియో చుక్కలు వేయటానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలాన్ని మూడు రూట్‌లుగా విభజించి 37 బూతుల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు సయ్యద్ మసూద్ అలీ, సాంబశివరావు, రాజమ్మ, సంపూర్ణమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

జరుగుమల్లి(కొండపి): నిండు జీవితానికి రెండు చుక్కల మందు అంటూ ఆదివారం జరిగే పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహన కలిగిస్తూ జరుగుమల్లి, కామేపల్లి వైద్య కేంద్రాల ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

● వ్యక్తికి తీవ్ర గాయాలు

సింగరాయకొండ, మార్చి 2 : మోటార్‌బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టటంతో ఓ వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. ఈ సంఘటన వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆర్చి ఎదుట రోడ్డుపై శనివారం చోటుచేసుకుంది. పాతసింగరాయకొండ ఎస్సీ కాలనీకి చెంది న బొడ్డు సుబ్బారావు డీజిల్ తెచ్చుకొవటానికి ఇంటి వద్ద నుంచి మోటార్ బైక్‌పై బయల్దేరారు. గోపాల్ నగర్ ఎదురుగా ఉన్న ఆర్చిలో నుంచి ఎడమ వైపు రోడ్డు పైకి రాగా కావలి వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సు వెనుక టైరు కింద పడి కుడికాలు తెగిపడింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని 108 ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎస్సై టి. శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2 : ఒంగోలులోని ఉమా మహేశ్వర జూనియర్ కళాశాలలో శనివారం నుంచి జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి పరీక్షా హాల్‌ను తనిఖీ చేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరును చీఫ్ సూపరిటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు రాకుండా చూడాలన్నారు. మాస్ కాపియింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.యనాధన్, డిపార్ట్‌మెంట్ అధికారి కుసుమకుమార్ పాల్గొన్నారు.

కట్టుబడివారిపాలెంలో అగ్నిప్రమాదం

పేలిన ఐదు గ్యాస్ సిలెండర్లు
తప్పిన ప్రాణాపాయం
రూ. 3 లక్షల ఆస్తినష్టం
సమాచారం ఇచ్చినా స్పందించని ఫైర్ సిబ్బంది
డయల్ 100 ఆదేశాలతో కదలిక
ఎట్టకేలకు మంటలను అదుపులోకి..


మంటను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కొండపి, మార్చి 2: కొండపి మండలంలోని కట్టుబడివారిపాలెం గ్రామంలో పెద్ద అగ్నిప్రమాదం తప్పింది. ప్రమాదంలో ఆస్తినష్టం జరిగినా ప్రాణాపాయం లేకపోవడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు. శనివారం ఉదయాన్నే 6.30 నిమిషాల సమయంలో జరిగిన ఘటనతో గ్రామం భీతిల్లిపోయింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనుమాల వెంకటేశ్వర్లు అనే పొగాకు రైతు బ్యారన్‌ల వద్ద పొగాకు పచ్చాకు ముఠా ఏడు కుటుంబాలవారు తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని పొగాకు రెలుపు పనులు చేస్తున్నారు. వీరంతా బాపట్ల జిల్లా బల్లికురవ మండల కేంద్రానికి చెందిన కూలీలు. వీరు శనివారం ఉదయం అందరూ పొగాకు రెలుపునకు వెళ్లారు. అయితే గుడిసెలో ఉండే ఒకరు గ్యాస్ స్టవ్ వెలిగించి వంట చేస్తున్నారు. ప్రమాదం ఎలా సంభవించిందో సరిగా వారు చెప్పలేకపోతున్నారు. తొలుత ఓ గ్యాస్ సిలెండర్‌కు మంటలు అంటుకుని పేలింది. దీంతో పక్కన ఉన్న గుడిసెల్లోని మరో నాలుగు సిలెండర్లు వెంటనే మంటలు అంటుకుని పేలాయి. దీంతో ఏమి జరుగుతుందో తెలియక స్థానికులు ఆందోళన చెందారు. మంటల్లో పూర్తిగా గుడిసెలు కాలిపోయాయి. వెంటనే పొగాకు ఉన్న రేఖ పందిరికి మంటలు అంటుకుని రేఖల్లోని పొగాకుకర్రలు పూర్తిగా కాలిపోయాయి. గ్రామస్థులు అగ్నిప్రమాద సమాచారాన్ని కొండపి, టంగుటూరు అగ్నిమాపక కేంద్రాలకు అందించినా పెద్దగా స్పందన లేకపోయిందని గ్రామస్థులు తెలిపారు. కొండపి కేంద్రం వారు కట్టుబడివారిపాలెం టంగుటూరుకు దగ్గరగా ఉంటుందని, వారికి చెప్పమని కోరగా, టంగుటూరు కేంద్రం వారు కొండపి మండలానికి చెందిన గ్రామమని, తమ పరిధిలోనిది కాదని గ్రామస్థులకు వివరించారు. దీంతో గ్రామస్థులు ప్రమాద సమాచారాన్ని డయల్ 100కు కాల్ చేసి చెప్పడంతో వారు టంగుటూరు అగ్నిమాపక కేంద్రానికి విషయాన్ని చేరవేశారు. వెంటనే టంగుటూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కట్టుబడివారిపాలెం గ్రామానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదంలో దాదాపు 3 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని అనుమాల వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా ఉదయం 6.30 నిమిషాలకు ప్రమాదం జరిగిందని, అదే మధ్యాహ్నం వేళ అయితే ఎండ తీవ్రతతో ప్రమాదం తీవ్రంగా ఉండేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

నేడు జనసేన ప్రజాచైతన్య పాదయాత్ర

నాగులుప్పలపాడు, మార్చి 2 : ప్రజలను చైతన్యం చేసే దిశగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ నెల 3న ఉదయం నాగులుప్పలపాడులోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి ప్రారంభించి చదలవాడ రఘునాయక స్వామి ఆలయం వరకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పెంట్యాల కోటేశ్వరరావు తెలిపారు. పాదయాత్ర అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన జనసేన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందించడం, ఎస్‌టీకాలనీలో రూ.1.50 లక్షలతో నిర్మించిన తాగునీటి పైపులైను, గ్రావెల్ రోడ్డును టీడీపీ, జనసేన నాయకులచే ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపునకు వడ్డీ మినహాయింపు : కమిషనరు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 2: ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులు ఈనె 31లోపు ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మినహాయింపు ఇవ్వనున్నట్లు కమిషనరు ఎం.జశ్వంత్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న బకాయిలు మొత్తం ఒకేసారి చెల్లించినవారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

మద్దిపాడు, మార్చి 2: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రశాంతంగా నిర్వహించి నట్టు ప్రిన్సిపాల్ చంద్రశేఖరరావు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.

నాగులుప్పలపాడు: ఇంటర్ ద్వితీయసంవత్సర పరీక్షలు ఉప్పుగుండూరు ప్రభుత్వజూనియర్ కళాశాలలో శనివారం ప్రశాంతంగా జరిగాయి. 182 మందికి 14 మంది గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెంటెంట్ చెంచురామయ్య తెలిపారు. స్క్వాడ్ సత్యనారాయణ తనిఖీ చేశారు.

అన్ని వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

● పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల


దామచర్ల జనార్దన్‌కు హారతులిస్తున్న మహిళలు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 2 : "నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది. అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడ్డారు. ఒక్కచాన్స్ అంటూ అబద్ధాల ముఖ్యమంత్రి అందరినీ నట్టేట ముంచేశారు. ఇప్పటికైనా విజ్ఞులైన ఓటర్లు రాష్ట్ర సంక్షేమం కోసం ఆదరించాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి" అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనారన్ కోరారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ, జనం కోసం జనార్దన్ కార్యక్రమాన్ని శనివారం నగరంలోని 16వ డివిజన్‌లోని అరవకాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం సంక్షేమంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని స్థాపించి, ఎందరో నిరుద్యోగులను ఇప్పుడు ఐటీ నిపుణులుగా తీర్చిదిద్దారన్నారు. పేదల కోసం టీడీపీ టిడ్కో ఇళ్ళు నిర్మించిందని, అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని నిర్లక్ష్యంగా వదిలేసిందని ఆరోపించారు. మరోసారి పేదలకు పట్టాలు అంటూ మోసం చేస్తుందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ టిడ్కో ఇళ్ళు, అదేవిధంగా 2 సెంట్లు భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అమృత్ పథకం కింద రూ.123 కోట్లు నిధులు సాధించి గుండ్లకమ్మ నుంచి ఒంగోలుకు తాగునీటి పైపులైనులు వేశామన్నారు. ముఖ్యంగా శివారుకాలనీల్లో రోడ్లు, డ్రైన్‌లు, తాగునీటి సౌకర్యం, ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ప్రజల కోసం చేశానని తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్ళలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒంగోలు అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. నేటికి తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు. ప్రజలు తాము కోరుకున్న సంక్షేమ పాలన చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు. ప్రజలు ఆదరించి, అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి దామచర్లకు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి బండారు మదన్, డివిజన్ నాయకులు గోళ్ళమూడి వెంకటేశ్వరరావు, రాపూరి శ్రీను, ఉంగరాల రమణయ్య, మాదాసి చంద్రశేఖర్, ఏకాంబరం, షకీలా, ఫిలిప్స్ పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి..

నగరంలోని 2వ డివిజన్ కేశవరాజుకుంటకు చెందిన పలువురు వైసీపీ యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ డివిజన్‌లో జరిగిన దామచర్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా వైసీపీకి చెందిన నాయకులు గుంటూరు యోహాను, బొమ్మిడి భాస్కర్, సైకం డేవిడ్, బొమ్మిడి యోహానుతోపాటు, మరి కొంత మంది టీడీపీలో చేరగా వారికి దామచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

గురుకుల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు(రూరల్), మార్చి2: రాష్ట్రంలోని ఏపీ గురుకుల పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అర్హతగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శైలజప్రియదర్శిని శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఏపీ గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతులు ప్రవేశాలకు, ఇంటర్ తొలి సంవత్సరం, డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 31లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ముఖ్యంగా 5వ తరగతిలో పూర్తి ప్రవేశాలకు, అలాగే 6,7,8 తరగతులలో మిగిలిఉన్న సీట్లను భర్తీ చేస్తారన్నారు. పాఠశాలలో ప్రవేశాలకు ఏప్రిల్ 25న ఉదయం 10 నుంచి 12 గంటలవరకు పరీక్ష రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోను, అలాగే ఇంటర్, డిగ్రీ ప్రవేశాల కోసం అదేరోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగతాయన్నారు. కాగా 12 మైనార్టీ గురుకుల పాఠశాలలు, 3 మైనార్టీ ఇంటనఖ కళాశాలలో ప్రవేశపరీక్ష లేకుండా మే 1వతేదీన ప్రవేశాలు కల్పిస్తారని, అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సేవాభావం కలిగి ఉండాలి

● మంత్రి నాగార్జున

నాగులుప్పలపాడు, మార్చి 2 : సేవాభావం కలిగి ఉండటం అభినందనీయమని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఉప్పుగుండూరు గ్రామపంచాయతీ కార్యలయం వద్ద స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, నిర్వాహకులు కృపారావు, వైసీపీ నాయకులు ఎ.బంగారుబాబు, పి.శ్రీ మన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి పలువురి చేరిక


నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయ్‌కుమార్

చీమకుర్తి, మార్చి 2 : చీమకుర్తి మండలం చినరావిపాడు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు, నాయకులు శనివారం ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో టీడీపీలోకి చేరగా వారందరికీ పార్టీ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. బీసీ నాయకులు టీడీపీ పట్ల ఆకర్షితులు కావటం రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందనే దానికి గుర్తు అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గాలి వెంకటసుబ్బయ్య, మార్తా శ్రీహరి, దాసరి సుబ్బారావు, రావులపల్లి అంజయ్య, శ్రీనివాసరావు, నక్కా వెంకటేశ్వర్లు, కొనికి బ్రహ్మయ్య, మాల్యాద్రి, శ్రీను, వెంకట్రావు, మల్లి, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన బీఎన్

నాగులుప్పలపాడు: మాచవరం గ్రామానికి చెందిన పీకా మరియమ్మ పెద్దకర్మ శనివారం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్‌కుమార్ హాజరై మరియమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు భూపతి మురళి, ఎస్సీ సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, మండల ఉపాధ్యక్షులు పీకా భైరాగి, బెల్లం సురేంద్ర, గుమ్మడి విజయ్, మధు, అశోక్, అంజయ్య పాల్గొన్నారు.

కొనసాగిన సర్వర్ సమస్య

● రెండు రోజుల్లో కేవలం 11.86శాతం మందికే సరుకులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: జిల్లాలో రేషన్ పంపిణీ మందకొడిగా సాగుతోంది. రేషన్ పంపిణీకి సర్వర్ అడ్డంకిగా మారింది. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సర్వర్ డౌన్ కావడంతో సరుకుల పంపిణీ ఆలస్యమవుతోంది. జిల్లాలో 6,70,571 తెల్లరేషన్ కార్డులు ఉండగా శనివారం సాయంత్రం ఐదు గంటల సమయానికి 79,559 మంది కార్డుదారులకు మాత్రమే సరుకులు అందాయి. అంటే కేవలం 11.86శాతం మందికి మాత్రమే చేరాయి. అయితే గత ఐదారు నెలల నుంచి నిరంతరం సర్వర్ సమస్య ఏర్పడుతుండటంతో రేషన్ పంపిణీలో మరింత జాప్యం జరుగుతున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు. దీంతో కార్డుదారులు అధిక సమయం రేషన్ కోసం మొబైల్ వాహనాల వద్దనే ఉండాల్సి వస్తోంది.

విష జ్వరంతో బాలుడి మృతి

ముండ్లమూరు, మార్చి 2 : మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన కొమ్మరపల్లి అశ్విత్ (4) అనే బాలుడు విష జ్వరంతో పాటు వాంతులతో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే అశ్విత్ మూడు రోజుల నుంచి జ్వరం, వాంతులతో బాధ పడుతుండగా తల్లిదండ్రులు నాగేశ్వరరావు, సరోజిలక్ష్మి దర్శిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరికి మరో బాలుడు ఉన్నారు. కాగా విష జ్వరంతో అశ్విత్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వివాహిత అనుమానాస్పద మృతి

గిద్దలూరు టౌన్, మార్చి 2 : గిద్దలూరు పట్టణంలోని గణేష్‌నగర్‌లో అలసందలపల్లి అనిత (28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమెకు పదేళ్ల క్రితం రంగస్వామితో వివాహమైంది. వీరికి ఇరువురు కుమారులు. రంగస్వామి ఓ ప్రైవేటు క్లీనిక్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం అనిత ఇంటిలో ఉరేసుకుని మృతిచెందింది. ఇరుగు పొరుగు వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అర్బన్ సీఐ సోమయ్య ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి..!

సొంత చెల్లికే న్యాయం చేయలేని జగన్ ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు ● ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


చెన్నుపల్లి గ్రామ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, మార్చి 2: సభలు, సమావేశాలలో అక్క, చెల్లెమ్మలు అంటే ఎంతో ప్రేమ చూపించే జగన్ తన సొంత చెల్లెల్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేదని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం అడ్డరోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బల్లికురవ మండలం కొప్పెరపాలెం, ఉప్పుమాగులూరు. వేమవరం, రాజుపాలెం, కొణిదె, గంగపాలెం, పాతమల్లాయపాలెం, బల్లికురవ, కొండాయపాలెం, గుంటుపల్లి, చెన్నుపల్లి, నక్కబొక్కల పాడు గ్రామాల టీడీపీ నేతలు, బూత్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే అత్యధికంగా మెజారిటీ వచ్చేలా నేతలు, కార్యకర్తలు పని చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు నిరుపేదలందరికీ లబ్ధి చేకురేలా ప్రవేశ పెడుతున్న సూపర్ సిక్స్ గురించి ప్రజలకు వివరించాలన్నారు. అలాగే రాబోయే నలబై రోజు లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను గమనించి టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామాలవారీగా గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్లు వివరాలపై చర్చించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై వారిని అడిగి తెలుసుకొన్నారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతతో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి వచ్చేందుకు క్యూ కడుతున్నారన్నారు. సొంత చెల్లెల్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు కూడా జగన్‌రెడ్డి భయపడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సీబీఐకి అప్పగించాలని గతంలో కోరిన జగన్ ఇప్పుడు ఈ కేసు గురించి అసలు పట్టించుకోవటం లేదన్నారు. తన సొంత బాబాయ్ హత్య జరిగి అయిదేళ్లయినా కేసును ఛేదించలేని ముఖ్యమంత్రి జగన్ అసమర్థులన్నారు. శవ రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. అరాచక ప్రభుత్వం ఇంటికి పోవాలంటే సునీతారెడ్డి చెప్పిన విధంగా జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని రవికుమార్ పేర్కొన్నారు. సమావేశంలో గ్రామాల నేతలు మలినేని గోవిందరావు, కొండేటి ఇజ్రాయల్, గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, అమరనేని కాశీవిశ్వనాధం, గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి ఏడుకొండలు, పుచ్చకాయల సుబ్బరామయ్య, జాష్టి శ్రీరంగనాయకులు, చెరుకూరి అంజనేయులు, దూళిపాళ్ల హనుమంతరావు, వేల్పూరి దానయ్య, గొట్టిపాటి మారుతి, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దారిని మూసివేయించిన వైసీపీ సర్పంచ్

● ఇబ్బందులు పడుతున్న నాలుగు కుటుంబాలు


కర్రలు, ముళ్ల చెట్లతో రోడ్డును మూతవేసిన దృశ్యం

మార్టూరు, మార్చి 2: నాలుగు కుటుంబాలు ఇంటి నుంచి బజారుకు వెళ్లడానికి వీల్లేకుండా వైసీపీ సర్పంచ్ దారిని మూసివేయించారు. శనివారం మండలంలోని ద్రోణాదుల గ్రామంలోని బీసీకాలనీలో ఈ సంఘటన జరిగింది. సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు పంచాయతీ సిబ్బందితో మెట్టెల గంగయ్య, మెట్టెల వెంకట్రావు, అయినంపూడి వెంకటేశ్వర్లు, షేక్ చిన్న అంజమ్మల నివాసగృహాల నుంచి కుటుంబ సభ్యులు రోడ్డుపై నడవడానికి వీల్లేకుండా దారిని కర్రలతో, ముళ్లచెట్లతో మూసి వేయించారు. ద్రోణాదుల బీసీ కాలనీలో దాదాపుగా 30కు పైగా నివాస గృహాలు ఉన్నాయి. ఈ కాలనీలో నాలుగు కుటుంబాల నివాసగృహాలు చివరన ఉండగా వారిలో వెంకటేశ్వర్లు, చిన్నఅంజమ్మకు చెందిన పశువుల కొష్టాలు కూడా ఉన్నాయి. కాలనీలోని మురుగునీరు బయటకు వెళ్లేందుకు వారి ఇళ్ల వరకు సైడు కాల్వలు నిర్మించడానికి సర్పంచ్ ప్రయత్నం చేశారు. అయితే, ఎగువన ఉన్న నివాస గృహాల నుంచి మురుగు తమ ఇళ్లవరకు వచ్చి సైడు కాలువల్లో నిలిచి పోతాయని వారు పేర్కొన్నారు. తద్వారా తమకు ఇబ్బందిగా ఉంటుందని సైడు కాలువ నిర్మాణానికి నాలుగు కుటుంబాలు నిరాకరించాయి. తమ స్థలాలను దాటి పక్కనే ఉన్న పంట పొలాల వరకు పొడిగిస్తే తనకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే దీనికి పొలం యజమాని అంగీకరించలేదు. కాలనీలోని మురుగునీరు అంతా తన పొలంలోకి వస్తే పంటకు నష్టం జరుగుతుందని, రాజుగారిపాలెం రోడ్డుకు మరలించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పంచాయతీ చేసుకోవాలని తన అభిప్రాయాన్ని తెలిపాడు. గత కొంతకాలంగా ఈ వివాదం సర్పంచ్‌కు, ఈ కుటుంబాల మధ్య జరుగుతున్నది. ఈక్రమం లో నాలుగు కుటుంబాలు రోడ్డు గుండా రావడానికి అవకాశం లేకుండా దారికి అడ్డుగా ముళ్లకంపను కర్రలతో కట్టిం చేశాడు. శనివారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ముళ్లకంప కారణంగా ఇంట్లోకి రాలేకపోయారు. పశువుల కొష్టాలకు గేదెలను కూడా తీసుకుపోలేని పరిస్థితి ఏర్పడిందని అంజమ్మ అనే మహిళ వాపోయారు. ఈ విష యమై సర్పంచ్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా వారికి తాము వేసిన రోడ్డుపై నడిచే అర్హత లేదన్నారు. సైడు కాల్వ తీయడానికి వారు అంగీకరిం చలేదన్నారు. ఈఘటనను ఎంపీడీవో నితిన్ దృష్టికి ఆంధ్రజ్యోతి తీసుకెళ్లగా స్పందించారు. ఈవోఆర్‌డీని సంఘటనా స్థలానికి పంపించి దారికి అడ్డుగా వేసిన కర్రలను, ముళ్ల చెట్లను తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. రాత్రి 8 గంటల వరకు రోడ్డుకు అడ్డుగా వేసిన ముళ్ల చెట్లను తొలగించలేదు.

వైసీపీని ప్రభుత్వాన్ని సాగనంపాలి


కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

సంతనూతలపాడు, మార్చి 2: రాష్ట్రంలో ప్రజావ్యతిరేకపాలన చేస్తున్న వైసీపీని తరిమి కొట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు కోరారు. శనివారం రాత్రి గంగవరంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే కుటుంబంలోని ప్రతి వ్యక్తికి కలిగే లబ్ధిని వివరించారు. చంద్రబాబును సీఎంగా చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పి.హరిబాబు, అశోక్‌బాబు, ఎం.శ్రీను, వెంకటరామయ్య, పున్నారావు, గోపి పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న భూపాల్‌రెడ్డి

● బేస్తవారపేట మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి ● టీడీపీ జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై కార్యకర్తల ప్రచారం

బేస్తవారపేట, మార్చి 2 : రాష్ట్రంలో టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని బేస్తవారపేట మండల టీడీపీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పూనూరు భూపాల్‌రెడ్డి, చెట్టిచెర్ల మాజీ సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శనివారం బేస్తవారపేట మండలంలోని ఖాజీపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు సంక్షేమం అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అభివృద్ధి చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, పూనూరు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే బేస్తవారపేట పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజుల విశ్వనాథం, మూప్పూరి రాము, దూదెకుల సైదులు, దూదెకుల ఆదాం తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి టీడీపీ అభివృద్ధిపై ప్రజలకు వివరించారు.


సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి


గడికోటలో టీడీపీ బాండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గిద్దలూరు టౌన్ : ఈ నెల 7న గురువారం గిద్దలూరులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు శంఖా రావం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఒంగోలు రోడ్డు హెచ్‌పీ పెట్రోల్‌బంకు సమీపంలో నిర్వహిస్తున్న సభాప్రాంగణ ఏర్పాట్లను అశోక్‌రెడ్డి టీడీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథులు, ముఖ్య నాయకులతో లోకేష్ సమావేశం కానున్నారన్నారు. అంతేకాక సభకు గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి టీడీపీ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, టీడీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, షేక్ షహన్షావలి, టీడీపీ నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, ఓబులరెడ్డి, పెద్దభాషా, బిల్లారమేష్, మహనందియాదవ్, నంది శ్రీను, శేషగిరి, పందిళ్ళపల్లి శ్రీను, గోపాలక్రిష్ణఉన్నారు.

గిద్దలూరు టౌన్, మార్చి 2 : నియోజకవర్గంలో వందల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత అశోక్‌రెడ్డిదేని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఇంటింటికి సూపర్ సిక్స్‌లో భాగంగా శనివారం గిద్దలూరు మండలం గడికోట గ్రామంలో సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో గిద్దలూరులో టీడీపీ, జనసేనల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మడల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గడికోట, ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్‌లు రామసుబ్బయ్య, బోదనబోయిన గోపాలక్రిష్ణయాదవ్, కొమ్మునూరు సర్పంచ్ రామసుబ్బారెడ్డి, రంగస్వామి, వెంకటసుబ్బయ్య, మండల ఎస్సీసెల్ నాయకులు విజయరాజ్, టీడీపీ యూత్ నాయకులు అరున్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసును ఎందుకు ఛేదించడం లేదు..?

● టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు టౌన్, మార్చి 2 : రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానందరెడ్డిని జగన్ ముఠానే హతమార్చినట్లు కనిపిస్తోందని, ఈ హత్యకేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారించాలని టీడీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గొడ్డలి పోటుతోనే బాబాయి వివేకానందరెడ్డి చనిపోయాడని జగన్‌రెడ్డి ఖచ్చితంగా ఎలా చెప్పారని ప్రశ్నించారు. దీనిపై పూర్తిగా అనుమానం ఉందన్నారు. సీబీఐ విచారణ వేస్తానని సునీత అంటే జగన్ ఎందుకు ఆపారని, మొదట సీబీఐ విచారణ కోరిన జగన్‌రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆయన రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని విమర్శించారు. ముఖ్యమంత్రైన తరువాత జగన్‌రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కు తీసుకున్నారని ప్రశ్నించారు. బాబాయిని చంపిన అబ్బాయిని రక్షించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి ఎలా చనిపోయారో జగన్‌కు తెలుసని, ఎందుకు దాచాలనుకుంటున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. జగన్ సీఎం కాగానే విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందన్నారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే మరోవైపు తమ్ముడిని సీబీఐ అరెస్టు చేయకుండా జగన్ అడ్డుపడ్డారన్నారు. హైప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్‌రెడ్డి కారణమని సునీత చెప్పారని, నిజం బయటకు రాకుండా జగన్ ఆపుతున్నట్లు ఆయన అన్నారు. కర్నూలులో అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయడానికి సీబీఐ అధికారులు వస్తే ఉద్రిక్తత వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే కదా అని అన్నారు. నిన్న సునీతరెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్‌రెడ్డి & కో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తాడేపల్లి ప్యాలెస్ నుండి బయటకు వచ్చి వివేకానందరెడ్డి చంపిన నిజం ఒప్పుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్‌కు అర్హత లేదన్నారు. సొంత ఆడబిడ్డకు న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏమిన్యాయం చేస్తారని అన్నారు. విలువలు, విశ్వసనీయత, మాటతప్పను, మడమ తిప్పను లాంటి ఊకదంపుడు ఉపన్యాసలు ఆపాలన్నారు. పేదలు, పెత్తందారులకు మధ్య యుద్ధం కాదని, హంత కులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధమని ఆయన అన్నారు. తండ్రి హత్యపై సునీత చేస్తున్న న్యాయపోరాటానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. సునీత న్యాయ పోరాటానికి 5 కోట్ల మంది ప్రజలు పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజల ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే ఖచ్చితంగా సునీత చెప్పినట్లుగా జగన్‌రెడ్డిని ఓడించాలని ఆయన పేర్కొన్నారు.

దేవస్థాన వేడుకలకు అశోక్‌రెడ్డికి ఆహ్వానం

గిద్దలూరు టౌన్ : పట్టణంలోని కొంగళవీడు రోడ్డులోని మడియాలేశ్వరస్వామి, ఆలయంలో చతుర్థ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం కమిటీ సభ్యులు ఆవులమంద శ్రీనివాసులు, బోయిళ్లపల్లి కిశోర్, పాలకవీటి బాల చెన్నయ్య, గోపాల్, వేములపాటి చంటిలు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డిని కలిసి కార్యక్రమానికి వచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చలిజాముల కాదరయ్య, కొమరోలు శ్రీనివాసులు, వేములపాటి చెన్నయ్య, గురువయ్య, చిలకల రమణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్ల ఏర్పాటు


నీటిని అందిస్తున్న మల్లికార్జునరెడ్డి

పెద్ద దోర్నాల, మార్చి 2 : టీడీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీలో నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తీవ్రంగా ఉన్న నీటి కొరతను శనివారం తీర్చారు. గతకొద్ది రోజులుగా నీటి సమస్యతో అల్లాడుతున్న కాలనీవాసుల ఇబ్బందులను గమనించిన ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు రావిక్రింది సుబ్బరత్నం, షేక్ మంజూర్‌భాష ఆధ్వర్యంలో ట్యాంకరుతో నీటిని సరఫరా చేశారు. ఆదివారం నుంచి రెండు ట్యాంకర్లతో సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

వైద్యశాలను పరిశీలించిన బీజేపీ నేతలు


రోగులను పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు టౌన్, మార్చి 2 : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను శనివారం బీజేపీ నాయకులు పరిశీలించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు అబ్బిశెట్టి ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకటరామాంజనేయులు ఆసుపత్రిని పరిశీలించి పేదలకు అందిస్తున్న వైద్యసౌకర్యాల గురించి డాక్టర్ సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో పేదలకు వైద్యసౌకర్యం అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను కోరారు. వృద్ధులు, మహిళలు ఎక్కువగా వస్తుండడం వలన వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈసందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.రమణ, జిల్లా ప్రచార కన్వీనర్ కాసులు, మారుతీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో అన్నా ప్రచారయాత్ర


పూజల్లో పాల్గొన్న అన్నా రాంబాబు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: మార్కాపురంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, అన్నా రాంబాబు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కాపురం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పట్టణంలోని 13, 14వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారయాత్ర నిర్వహించారు. తొలుత నాగులపట్ట వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ జంకే వెంకటరెడ్డి, మున్సిపల్‌చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి


మాట్లాడుతున్న నారాయణరెడ్డి

పొదిలి, మార్చి 2 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. శనివారం మండలంలోని అన్నవరం, గోగనేని వారిపాలెం. ఉప్పలపాడు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం బూత్‌కమిటీలతోపాటు అన్ని వర్గాల వారితో సమావేశమై మాట్లాడారు. రాష్ట్రం మొత్తం చంద్రబాబు పాలనకోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడిపించే శక్తి, సామర్థ్యం ఉన్న వ్యక్తి చంద్రబాబునాయుడేనన్నారు. వైసీపీ ఐదేళ్లలో దోపిడి కొనసాగిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. వెలిగొండ ప్రాజెక్ట్‌పై పూటకో మాటమాట్లాడుతన్నారని ఎద్దేవ చేశారు. 2024లో టీడీపీ విజయఢంకా మోగిస్తుందని చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్నారు. వెలుగొండ పూర్తి చేయడంతో పాటు మార్కాపురం ప్రత్యేక జిల్లా చేయడం ఖాయమన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌పై మాట తప్పిన ముఖ్యమంత్రిని ప్రజలు విశ్వసించరన్నారు. చంద్రబాబుపై ప్రజలు, యువత నమ్మకంతో ఉన్నారన్నారు. అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబునాయుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ బూత్‌కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి


గిద్దలూరులో ర్యాలీ ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

గిద్దలూరు, మార్చి 2 : చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమయ కోరారు. ఈ నెల 3న ఆదివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమయ మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని 85 కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 8 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేసి రైల్వేస్టేషన్, బస్టాండ్, ఇతర ప్రధాన కూడళ్లలో పోలియో చుక్కలు వేస్తామని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించుకుని పోలియో మహమ్మారి రాకుండా తరిమికొట్టాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ మహబూబ్‌షరీఫ్, డాక్టర్ భార్గవ రంగారెడ్డి, హెల్త్‌సూపర్ వైజర్ సుధ, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తర్లుపాడు : అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి అన్నారు. కలుజువ్వలపాడు పంచా యతీలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలని నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మౌలాలి మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ షెక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన


బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, మంత్రి

ఎర్రగొండపాలెం, మార్చి 2 : దోర్నాల వద్ద ఈ నెల 6న వెలిగొండప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ఎర్రగొండపాలెంలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే బహిరంగ సభ కోసం శనివారం ఎర్రగొండపాలెంలోని మార్కెట్ యార్డు వద్ద రాష్ట్ర పురపాలక పట్టణాబివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్‌కుమార్, ఏఎస్పీ నాగేశ్వరరావు, వైసీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌లు స్థల పరిశీలన చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఎర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వెళ్లే రోడ్డులో మార్కెట్‌యార్డు ఆవరణలో ఉన్న పాత హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం బహిరంగ నిర్వహించేందుకు సభావేదిక, ప్రజలు పాల్గొనేందుకు సభాప్రాంగణం కోసం ప్రైవేటు స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గంలోని అని మండలాల నుంచి వచ్చే ప్రజలు సభాప్రాంగణానికి చేరుకునే విధంగా స్థలపరిశీలన చేశారు. మార్కెట్టు యార్డులో హెలిప్యాడ్, ఉన్నందున పక్కనే ఉన్న ప్రైవేటు స్థలం గ్యాలరీ, సభావేదికకు అనుకూలంగా ఉంటుందని అక్కడ పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రి సురేష్, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్, సబ్ కలెక్టరు రాహుల్‌మీనా, ఏఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం డీఎస్పీ బాలసుందరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

గిద్దలూరు టౌన్, మార్చి 2 : వివాహిత అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన పట్టణంలోని గణేష్‌నగర్‌లో చోటుచేసుకొంది. అందిన సమాచారం ప్రకారం మేరకు పట్టణంలోని గణేష్‌నగర్‌లో నివాసం ఉంటున్న అలసందలపల్లి రంగస్వామికి అనిత (28)తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు. రంగస్వామి గణేష్‌నగర్‌లోని ఓ ప్రైవేటు క్లీనిక్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం అనిత ఇంటిలో ఉరి వేసుకుని మృతిచెందింది. అనిత బయటకు రాకపోవడంతో ఇరుగు పొరుగు వారు గమనించి చూడడంతో ఇంట్లో ఉరి వేసుకున్నట్లు కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అర్బన్ సీఐ సోమయ్య ఘటన స్థలాన్ని పరిశీలించి, అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

● 884మంది విద్యార్థుల హాజరు

ఎర్రగొండపాలెం, మార్చి 2 : ఎర్రగొండపాలెంలో నాలుగు పరీక్షా కేంద్రాలలో ద్వితీయా సంవత్సరం ఇంటర్మీడియట్ తెలుగు, సంస్కృతంసబ్జెక్టు పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగినవి.పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 15 నిముషాలు ముందుగానే చేరుకున్నారు. ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలకు 925 మంది విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయా సంవత్సరం పరీక్షకు హాలు టిక్కెట్లు పొందగా884 మంది విద్యార్థులు పరీక్షకు హజరైనారు. నాలుగు పరీక్ష కేంద్రాలలో 41 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. గిరిజన గురుకుల జూనియర్ కాలేజి పరీక్షా కేంద్రంలో176 మంది విద్యార్థులకు గాను173 మంది విద్యార్థులు పరీక్షకు హజరు కాగా 3 మంది గైర్హాజరు అయ్యారని ఎక్జామినేషన్ చీఫ్ రవిబాబు తెలిపారు. సాధన కాలేజి పరీక్ష కేంద్రంలో 371 మందికి 351 మంది విద్యార్థులు పరీక్షకు హజరు కాగా, 20 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఎక్జామినేషన్ చీఫ్ కె వి సుబ్బారెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజి పరీక్ష కేంద్రంలో 180 మందికి 175 మంది విద్యార్థులు హజరుకాగా, 5 మంది గైర్హాజరు అయ్యారని ఎక్జామినేషన్ చీఫ్ కెవి నారాయణ తెలిపారు. గౌతమి జూనియర్ కాలేజి పరీక్ష కేంద్రంలో 198 మందికి 185 మంది విద్యార్థులు హజరు కాగా, 13 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఎక్జామినేషన్ చీఫ్ ఎస్‌కె బాష తెలిపారు. రెండవ రోజు తెలుగు, సంస్కృతం పరీక్ష కావడంతో ప్రశాంతంగా జరిగినవి. నాలుగు పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ ఐ సుదర్శన్ పర్యవేక్షణలో పోలీసులు పహారా నిర్వహించారు. డీఈసీ మెంబర్లు మనోహర్‌రెడ్డి నాలుగు పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు.

గడ్డివామి దగ్ధం

గిద్దలూరు, మార్చి 2 : మండలంలోని ముండ్లపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిలువ ఉంచిన గడ్డివామి అగ్ని ప్రమాదానికి గురైంది. ముండ్ల రంగస్వామి అనే రైతుకు చెందిన గడ్డివాముకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని కాలిపోయాయి. గిద్దలూరు ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు.

తరగతి గదుల్లో సౌకర్యాలేవి..?

● జిల్లా అధికారులకు ప్రశ్న

పొదిలి, మార్చి 2 : పొదిలి జూనియర్‌కళాశాల, ఉప్పలపాడు జడ్పీహైస్కూల్‌ను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ శనివారం పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలకు రూ.82లక్షల నిధులు నాడు-నేడు కింద వచ్చాయన్నారు. సౌకర్యాలు అరకొరగా కల్పించడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. 11క్లాస్ రూములను ఆయన పరిశించి 1, 7 రూముల్లో ట్యూబ్‌లైట్‌లు, ఫ్యాన్‌లు లేకపోవడంపై పర్యవేక్షణాధికారి షకినాభీని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న తీరును ముందుగా పరిశీలించారా పరిశీలించి ఎలాంటి సమస్యలను గుర్తించారని డీఈవో, డీఐఈవో, ఈఐవోలు సుభద్ర, ఐశ్రీనివాసరావు, సౌవాన్ విక్టర్‌లనులను ప్రశ్నించారు. సిబ్బంది పనితీరు అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా మన పిల్లలే అనే విధంగా ఉండాలి లేకపోతే దేవుడుకూడా మనల్ని క్షమించరన్నారు. మరుగుదొడ్ల పక్కన క్లాస్ నిర్వహిస్తున్నారని మీ పిల్లలైతే ఇలాంటి చోట కూర్చోపెడతారాని పర్యవేక్షకురాలిని ప్రశ్నించారు. మొత్తంమీద మౌలిక వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా ఉప్పలపాడు ఉప్పలపాడు జడ్పీహైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులను పలుప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కేజీబీవి పాఠశాలను సందర్శించారు. ఈయన వెంట ఆర్‌జేడి పరమేశ్వరరెడ్డి, ఎంఈవోలు శ్రీనివాసరెడ్డి తదితర జిల్లా అధికారులు ఉన్నారు.

భార్యపై భర్త దాడి

అడ్డొచ్చిన బావమరుదులపై గొడ్డలితో దాడి

గిద్దలూరు టౌన్, మార్చి 2 : భార్యపై భర్త దాడిచేయడంతో పాటు అడ్డువచ్చిన బావమరిదిని కూడా గొడ్డలితో దాడి చేసిన ఘటన మండలంలోని దిగువమెట్ట గ్రామంలో చోటు చేసుకొంది. అందిన సమాచారం ప్రకారం.. శనివారం దిగువమెట్ట గ్రామంలో వెంకటేశ్వర్లు, అచ్చమ్మలు భార్యభర్తలు. కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవ పడుతున్నారు. వీరి వివాదం చిలికి చిలికి గాలీవానలా మారింది. దీంతో భార్య అచ్చమ్మపై భర్త వెంకటేశ్వర్లు దాడిచేశాడు. బావమరుదులు, కుమారుడు వీరిని అడ్డుకొనే ప్రయత్నం చేశారు. దీంతో వారిపై వెంకటేశ్వర్లు గొడ్డలితో దాడి చేశారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో గిద్దలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అర్బన్ సీఐ సోమయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవీ..ఇవీ..

పదోతరగతి పరీక్షలకు సంసిద్ధం

కంభం, మార్చి 2 : మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం తగు ఏర్పాటు చేసినట్లు కంభం, అర్థవీడు ఎంఈవోలు తెలిపారు. కంభం మండల ఎంఈవో మాట్లాడుతూ మండలంలో మొత్తం 1220 మంది విద్యార్థులు ఏడు కూడళ్లలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 150 మంది, బాలికోన్నత పాఠశాలలో 180 మంది, తురిమెళ్ల ప్రభుత్వ హైస్కూలులో 150 మంది, వాసవి హైస్కూలులో 250 మంది, సీఎల్ఆర్ కళాశాలలో 160 మంది, న్యూ ఆల్ఫా స్కూలులో 180 మంది, శ్రీచైతన్య హైస్కూలులో 160 మంది మొత్తం 1220 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

అర్థవీడు మండలంలో మొత్తం 460 మంది విద్యార్థులు మూడు కూడళ్లలో పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈవో సత్తార్ తెలిపారు. అర్థవీడు ప్రభుత్వ హైస్కూలులో 190 మంది, గురుకుల పాఠశాలలో 130 మంది, యాచవరం జడ్‌పి హైస్కూలలో 140 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని సదుపాయాలు కేంద్రాల్లో కల్పించనున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

కంభం, మార్చి 2 : కంభం డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 10న ప్రవేశ పరీక్షలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ చాముండేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత

గిద్దలూరు, మార్చి 2 : రాచర్ల మండలం అనుమలవీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, రాచర్ల కస్తూరిబా బాలికల పాఠశాల, అలాగే మోడల్ స్కూల్‌లలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులను వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే అత్యధిక మార్కులు సాధించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్, హెచ్‌ఎం బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర


పాదయాత్రకు బయలుదేరుతున్న శివస్వాములు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: స్థానిక జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయం నుంచి శివస్వాములు శనివారం శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ఇరుముడి కట్టి శివ స్వాములు 'ఓం నమఃశివాయా' అంటూ 20మందితో కూడిన బృందం కాలినడకన వెళ్లేందుకు బయలుదేరింది.

వైభవంగా చెన్నకేశవస్వామి శాంతికల్యాణం


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: మార్కాపురంలో వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామికి శాంతి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు చెన్నకేశవ స్వామి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ మధ్యరంగ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ ఘట్టాలు నిర్వహించారు. రాయలసీమ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరైస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈవో గోలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

మీటర్ రీడర్లకు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలి


డీఈకి వినతిపత్రం ఇస్తున్న మీటర్ రీడర్లు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని మీటర్ రీడర్లు స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈఈకి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ కాశీం మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా మీటర్ రీడర్స్ చేసిన ఆందోళనకు స్పందించి ప్రభుత్వం మీటర్ రీడర్లకు నెలలో 12రోజులు పనిదినాలు ఉండే విధంగా ఎస్కో అకౌంట్ ఓపెన్ చేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. రేపటి నుంచి ఈ విధానం అమలు పర్చాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మీటర్ రీడర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తంగిరాల సతీష్, నాయకులు మల్లయ్య, రమేష్, సుబ్బు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గోవులను కాపాడాలని బీజేపీ ధర్నా


గోవు కళేబరంతో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: పట్టణంలో గోవులను కాపాడాలని బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీ కృష్ణారావు మాట్లాడుతూ.. పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో కుక్కల బెడద ఎక్కువైందన్నారు. కుక్కల దాడిలో లేగదూడ మృతి చెందిందన్నారు. తాము పశువైద్యశాలకు తీసుకెళ్లినా ఫలితం లేకండా పోయిందన్నారు. పట్టణంలోని కుక్కల బెడద తొలగించాలన్నారు. గోశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గోవులను అక్కడకి తరలించి భద్రత కల్పించాలన్నారు. పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ సిబ్బందితో వచ్చి ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పారు. మున్సిపల్ డీఈ షేక్ సుభానీకి బీజేపీ నాయకులు సమస్యలను వివరించి కుక్కల బెడద తొలగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సరోజిని, రమణ, చంద్రశేఖర్, చిన్నయ్య, వాసవీప్రియా, లక్ష్మీదేవి, జీవీ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, ఉద్యోగ హక్కుల కోసమే సీఐటీయూ


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 2: కార్మిక, ఉద్యోగ హక్కుల కోసమే సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఈనెల 16, 17 తేదీలలో మార్కాపురంలో జరగనున్న సీఐటీయూ జిల్లా శిక్షణ తరగతుల కరపత్రాలు శనివారం ఆవిష్క రించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుబ్బారాయుడు, రూబెన్, గురునాథం, నాగరాజు పాల్గొన్నారు.

విష జ్వరంతో బాలుడి మృతి



ముండ్లమూరు, మార్చి 2 : మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన కొమ్మరపల్లి అశ్విత్ (4) అనే బాలుడు విష జ్వరంతో పాటు వాంతులతో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే అశ్విత్ మూడు రోజుల నుంచి జ్వరం, వాంతులతో బాధ పడుతుండగా తల్లిదండ్రులు నాగేశ్వరరావు, సరోజి లక్ష్మి దర్శిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరికి మరో బాలుడు ఉన్నారు. కాగా విష జ్వరంతో అశ్విత్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి శనివారం ముందుగా అశ్విత్ మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు..!

- వారం రోజుల వ్యవధిలో రెండు చోరీలు
- కొరవడుతున్న పోలీస్ పర్యవేక్షణ
- బెంబేలెత్తుతున్న ప్రజలు

వెలిగండ్ల, మార్చి 2 : జిల్లాలో చోరీలు... నేరాల సంఖ్యను తగ్గించాలని రెండేళ్ల కిందట ఆగమేఘాల మీద ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సీసీ కెమరాలు) నిద్రపోతున్నాయి. పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా చాలాచోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో మండలంలో షాపుల యజమానులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీలను ఏర్పాటు చేశారు. ఈ కెమారాల వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా మూలనపడడంతో ప్రజాప్రతినిధులు, కొందరు దాతలు చేసిన సహకారమంతా బూడిదలోపోసిన పన్నీరైంది. ఒక్క సీసీ కెమరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీస్ అధికారులు చెప్పినా ఆ చరణలో విఫలమైంది. దీంతో నిఘా వ్యవస్థ అస్తవ్యస్తమైంది.



వెలిగండ్ల బస్టాండ్ సెంటర్‌లో పనిచేయని సీసీ కెమరాలు

వారం రోజుల్లో రెండు చోరీలు

వెలిగండ్ల మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుస చోరీ ఘటనలతో జనం బెంబేలెత్తిపోతున్నారు వారం రోజుల వ్యవధిలో వరుసగా రెండు దొంగతనాలు బస్టాండ్ సెంటర్‌లో కిరాణా దుకాణంలో తెల్లవారు జామున షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి రూ.50 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే స్థానికంగా ఉన్న రెస్టారెంట్‌లో దొంగలు చోరీకి యత్నించారు. అక్కడ నగదు లేకపోవడంతో దొంగలు వెళ్లిపోయారు ఎవరింట్లో, ఏ షాపులో దొంగలు పడతారని జనాలు భయపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించి దొంగల బెడద నుంచి కాపడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఈ పంట ముసాయిదా జాబితా ప్రదర్శన



జాబితాను రైతులకు చూపిస్తున్న ఏవో

వెలిగండ్ల, మార్చి 2 : వెలిగండ్ల మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ఈ నెల 3వ తేదీ వరకు ఉంచుతున్నట్లు ఏడీఏ వెంకటరమణ తెలిపారు. మండలంలోని కొటాలపల్లి ఆర్బీకేలో రైతులతో సమావేశం నిర్వహించి జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీలో రైతులు సాగు చేసిన రకాల పంటలు, రైతుల వివరాలు ఈ-పంటలో నమోదు చేసినట్లు తెలిపారు. ఆదివారం వరకు ఈ-క్రాప్ బుకింగ్‌పై సామాజిక తనిఖీతో పాటు గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు. రైతులు అభ్యంతరాలుంటే సవరణ కోసం ఈ నెల 5వ తేదీలోపు వ్యవసాయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రంగా కృష్ణ, సర్పంచ్ రామణ భాస్కర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



యువకుడి అదృశ్యంపై కేసు

తాళ్లూరు, మార్చి 2 : మాధవరం గ్రామానికి చెందిన యువకుడు పాలం నాగార్జున రెడ్డి 20రోజులుగా కన్పించడం లేదన్న ఫిర్యాదుపై శనివారం అదృశ్యం కేసు నమోదయినట్లు ఎస్సై వైవీ రమణయ్య తెలిపారు. మాధవరం గ్రామానికి చెందిన పాలంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి రెండవకుమారుడు పాలంనాగార్జున రెడ్డి(30) తూర్పుగంగవరం గ్రామంలో ఏడాది కాలంగా ఫర్నిచర్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 19వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో పని ఉందని ఒంగోలు వెళ్తున్నట్లు చెప్పితిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబీకులు బంధువులను, స్నేహితులను విచారించినా ఆచూకీ లభించలేదు. 20రోజులుగా నాగార్జునరెడ్డి జాడ తెలియకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగార్జునరెడ్డి అన్న రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పల్స్ పోలియో ర్యాలీలో పాల్గొన్న అధికారులు

చిన్నారులకు చుక్కల మందు వేయించాలి

కనిగిరి, మార్చి 2 : ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని కొనసాగించారు. స్థానిక పామూరు బస్టాండు సెంటర్‌లో ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఐదేళ్ల లోపు చిన్నారుల వివరాలను తెలియచేయడంతో పాటు ఆ చిన్నారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించేలా చొరవ వహించాలన్నారు. రెండు చుక్కలు నిండు జీవితానికి ఎంతో ముఖ్యమని అవగాహన కల్పించాలన్నారు. పిల్లల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రతి అధికారి, వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ప్రభుత్వం నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించే చుక్కల మందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలియో చుక్కలు వేయించేందుకు క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులు, సచావాలయం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతనిధులు, ఆశా, అంగన్వాడీ వర్కర్‌లు, వలంటీర్లు పూర్తి స్థాయిలో దృష్టి సారించి తొలిరోజే 90 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 4, 5 తీదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని, వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అబ్దుల్‌కలాం, వైద్యులు ప్రియార్షనంద, ఫణి, ఎస్‌బీసీసీ జిల్లా సభ్యులు కై లాస్ సత్యార్థి, చిల్డ్రన్స్ ఫౌండేషన్ సార్ప్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, గుడ్ హెల్ప్ రమేష్, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

ముండ్లమూరు : చిన్నారులను వైకల్యం నుంచి రక్షించాలంటే ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా చుక్కలు వేయించాలని మండలంలోని మారెళ్ల వైద్యాధికారులు మణిశంకర్, ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మారెళ్లలో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కాపాడాలన్నారు. భవిష్యత్‌లో పిల్లలు పోలియో బారిన పడకుండా దూరంగా ఉంచేందుకే చుక్కల మందు కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

పీసీపల్లి : మండలంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ యశిత తెలిపారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండు సెంటర్ వరకు వైద్య సిబ్బందితో కలిసి పల్స్‌పోలియో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి 5సంవత్సరాలలోపు వయస్సు కలిగిన 3655 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇందుకోసం 46బూత్‌లు, మొబైల్‌బూత్‌ను ఏర్పాటు చేశామని 196 మంది సిబ్బందితో మండల వ్యాప్తంగా ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తామన్నారు. ఉదయాన్నే చిన్నారులందరినీ ఇళ్లవద్దే ఉంచి పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు.

ఎన్నికలకు సహకరించాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంపత్‌కుమార్

దొనకొండ, మార్చి 2 : సార్వత్రిక ఎన్నికల్లో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ సంపత్‌కుమార్ సూచించారు. మండలంలోని తెల్లబాడు, నల్లబోతుల వారిపాలెం గ్రామాలను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమాల్లో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

దొనకొండలోని ఒక దుఖాణంలో నిల్వ ఉంచిన అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేశారు. ఎస్సై సంపత్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు దొనకొండలోని ఒక దుకాణంలో మద్యంను అక్రమంగా విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా 10 క్వార్టర్ సీసాలను సీజ్‌చేసి మద్యం విక్రయించే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఎస్సై సంపత్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రంగనాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పశుసంవర్ధకశాఖ సహాయకులు



నియామకపత్రాలను అందజేస్తున్న ఎంపీడీవో

పామూరు, మార్చి 2 : గ్రామ సచివాలయ రిక్రూట్ మెంట్ ద్వారా పశు సంవర్ధక శాఖ సహాయకులుగా ఎంపికైన వారికి ఎంపీడీవో పీ పుట్టారెడ్డి నియామకపత్రాలను అందజేశారు. వారంతా శనివారం విధుల్లో చేరారు. పామూరు గ్రామ సచివాలయానికి షేక్ రుబినా, రావిగుంటపల్లికి షేక్ కరిష్మా, బోడవాడకు చెరుకూరి సాయి శ్రీవల్లి, బొట్లగూడూరుకు ఓగూరి విజయదుర్గాలను కేటాయించగా వారు విధుల్లోకి చేరినట్లు ఎంపీడీవో తెలిపారు.

45 మంది గైర్హాజర్

పామూరు, మార్చి 2 : ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభం కాగా 45 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పామూరు జీజేసీలో 307 మందికి గాను 26 మంది, ఆదిత్యలో 324 గాను 19 మంది హాజరు కాలేదని డిపార్ట్‌మెంట్ అధికారులు తెలిపారు.

టీడీపీతోనే పేదల భవిష్యత్





పామూరు, పీసీపల్లిలో చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

పామూరు, మార్చి 2 : టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళా శక్తి సూపర్‌సిక్స్ పథకాలతో పేదలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీవీ మనోహార్ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర, మండల అధ్యక్షుడు పువ్వాడి ఆదేశాల మెరకు పట్టణంలోని తూర్పువీధిలో, ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పథకాల గురించి ఇంటింటికీ ప్రచారం చేసి పథకాల వలన పొందే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపుతానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నవరత్నాలంటూ మరోపక్క పన్నులు, బస్సు, కరెంట్ చార్జీలతో అన్నివర్గాల పేద, మధ్యతరగతి ప్రజలకు వాతపెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓటుతో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రను గెలిపించుకోవడంతో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దరిశి రాము, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇర్రి కోటిరెడ్డి, గుత్తి మహేష్, ఇర్రి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. కాగా పట్టణంలోని మరోవీధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా కమిటీ నాయకులు సయ్యద్ ఆమీర్‌బాబు, చినహజరత్, తిరుపతయ్య, హరి, బంకా యోబు, కే చెన్నయ్య పాల్గొన్నారు. మోట్రావులపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ ఎస్సీసెల్ అధ్యక్షుడు జోలా శేషాద్రి, సత్యం, మోషే మహేష్ పాల్గొన్నారు.

టీడీపీదే విజయం

పీసీపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ముద్దపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు మాల్యాద్రి అన్నారు. మండలంలోని పాతముద్దపాడులో శనివారం తెలుగుదేశం, జనసేన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఇల్లిల్లు తిరిగి బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరిగి రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కిపోయిందన్నారు. అభివృద్ధి లేకపోగా.. అప్పులలో అగ్రగామిగా నిలిపి వైసీపీ చేతగాని పాలనను బయటపెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో డాక్టర్ ఉగ్రను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకొని నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచర్ల, ఇజ్రాయెల్, నానిబాబు, ఇస్మాయిల్, మరియమ్మ, దీవెనమ్మ, జీవమ్మ, బుజ్జి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా చింతలపాలెం హైస్కూల్ వార్షికోత్సవం



వార్షిక వేడుకల్లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

కనిగిరి, మార్చి 2 : పట్టణంలోని చింతలపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంఈవోలు యూవీ నారాయణరెడ్డి, సంజీవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యతో పాటు, పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా విద్యార్థులకు బోధించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పుట్టిన ప్రాంతానికి, పాఠశాలకు మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రాఘవ, మాధవశర్మ, ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, మాలకొండయ్య, నారాయణరెడ్డి, రమణయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా బాలికలు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి.



విద్యార్థులను అభినందిస్తున్న మౌలాన షరీఫ్

ధార్మిక విద్యతో సత్ప్రవర్తన

పామూరు, మార్చి 2 : ముస్లిం విద్యార్థులు ధార్మిక విద్యను అభ్యసించడం ద్వారా ఔన్నత్యం, లోకజ్ఞానం, సత్ప్రవర్త అలవడుతుందని మదరసా దారుల్ హుసేనియా నిర్వాహకులు డాక్టర్ షేక్ మౌలానా షరీఫ్ హుస్సేని తెలిపారు. మదరసా వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఖురాన్ కంఠస్థం చేసిన ఆరుగు విద్యార్థులను సత్కరించారు. నెల్లూరు ముఫ్తిసాబ్ మాట్లాడుతూ మానవాళికి వెలుగు మార్గం చూపించిన దివ్య గ్రంథం ఖురాన్ అని తెలిపారు. కార్యక్రమంలో మతపెద్దలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

పామూరు, మార్చి 2 : ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ ఎం.రామానాయక్ తెలిపారు. తీవ్ర సమస్యాత్మక ప్రాంతమైన నర్రమారెళ్లలో సీఐ శనివారం పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఎవరూ గొడవలు పడరాదని, దొంగ ఓట్లను ప్రోత్సహించరాదని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం తో పాటు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సురేష్

వైసీపీ విధానాలతో ప్రజల్లో అసంతృప్తి

దొనకొండ, మార్చి 2 : వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రోజురోజుకు తెలుగుదేశం పట్ల ప్రజాదరణ పెరుగుతుందని టీడీపీ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ పేర్కొన్నారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో ప్రతిపల్లెకూ టీడీపీ ప్రజాయాత్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ వేసవి ప్రారంభంలోనే దొనకొండ మండలంలోని పలు గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రతరమైనా, ప్రధానంగా ఇండ్లచెరువు గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నీటి సమస్యను పరిష్కరించాలని వైసీపీ ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు తగిన గౌరవం లేదని, మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను వేధిస్తోందన్నారు. ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏనుగంటి వెంకటేశ్వర్లు, కొమ్మినేని కోటసుబ్బయ్య, వేగినాటి సుబ్బారావు, గొట్టిపాటి శ్రీను, దుగ్గెంపూడి యలమంద, చిన్నయోగయ్య, అచ్చిబాబు, గుండవరపు వెంకటాద్రి, రాచగొర్ల హరికృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పాతరేసిన జగన్‌రెడ్డి

- ఏపీ మహిళా సమాఖ్య నాయకులు విజయమ్మ



మాట్లాడుతున్న విజయమ్మ

కనిగిరి, మార్చి 2 : మహిళా సాధికారితకు జగన్‌రెడ్డి పాతరేశారని ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్షులు ఎం.విజయమ్మ అన్నారు. దర్శి చెంచయ్య భవనంలో శనివారం కనిగిరి సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అకృత్యాలు పెచ్చురిల్లిపాయాయని ఆరోపించారు. ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం బాధాకరమన్నారు. పేరుకే మహిళలకు పథకాలు ఇస్తూ వారి సాధికారితకు కావాల్సిన చేయూతను వైసీపీ పాలకులు అందించలేక పోయారని విమర్శించారు. ఎన్నికలకు ముందు దశలవారీగా మద్య నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పిన జగన్ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తూ పేదల జీవితాలతో ఆటలాడుకున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వమే మద్యం అమ్మి కోట్లాది రూపాయలు దోచుకుందన్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు 70వేలకు పైగా ఉండడం చూస్తే నీళ్లకు బదులు మద్యం ఏరులా పారుతోందని స్పష్టమవుతోందన్నారు. మాటతప్పిన జగన్‌ను మహిళలు గద్దె దింపాలని కోరారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై నిలదీయాలన్నారు. సమస్యలపై రాజీ పడకుండా మహిళలు పోరాడే తత్వాన్ని పెంచుకోవలన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోయాయన్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయన్నారు. అనంతరం కనిగిరి మహిళా సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్.రావమ్మ, జీపీ గాయత్రి, ఎం.సులోచన, సీపీఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, యాసిన్, జీపీ రామారావు, ఖాసింవలి, చెన్నయ్య పాల్గొన్నారు.



రక్తం కాదు.. నీరు పారిస్తా..



గెలుపుపై ఫోకస్ పెట్టాలి

పల్నాడులో టీడీపీ అభ్యర్థుల గెలుపుపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. రా కదలిరా.. సభ అనంతరం శనివారం రాత్రి ఆయన దాచేపల్లిలో బస చేశారు. ఈ క్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, గురజాల ఇన్‌చార్జి యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను పిలిపించుకుని గెలుపునకు సంబంధించి వారికి పలు సూచనలు చేశారు. నియోజవకర్గాల్లో విజయానికి సంబంధించి జీవీ, యరపతినేనిలను సమన్వయం చేసుకోవాలని లావుకు సూచించినట్లు సమాచారం.



చంద్రబాబుకు వెంకటేశ్వరుడి చిత్రం పటం అందజేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు, తనయుడు నిఖిల్

సభకు హాజరైన జనసందోహం



ఫ్యాక్షన్ కాదు.. అభివృద్ధి చేస్తాం

పల్నాటి పౌరుషంతో అభివృద్ధిని చేసి చూపుతామే తప్ప ఫ్యాక్షన్ రాజకీయాలకు పాల్పడబోము. పగ, ప్రతీకారాలతో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడం తప్ప వైసీపీ నేతలకు అభివృద్ధి తెలియదు. ఐదేళ్లు అవుతున్నా ఇంకా కొన్ని గ్రామాల్లోకి టీడీపీ శ్రేణులు రాలేకపోతున్నారంటే వైసీపీ నేతలు ఎంత భయపెట్టారో అర్థమవుతుంది. కార్యకర్తలకు అవమానం జరిగిన చోటే వారు కాలర్ ఎగరేసేలా చేస్తా. రేపటి ఎన్నికలలో చంద్రబాబు పాలన వస్తేనే ప్రతిఒక్కరూ సంతోషంగా ఉంటారు. టీడీపీ హయాంలోనే పల్నాడు అభివృద్ధి జరిగింది.

- యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే

పల్నాటి పౌరుషం చూపాలి

రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులను గెలిపించి పల్నాటి పౌరుషాన్ని చాటాలి. వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలకాలి. మంచినీళ్లు అడిగిన ఎస్టీ మహిళను ట్రాక్టర్‌తో తొక్కి చంపించారు. తోట చంద్రయ్యను చంపించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రానున్న రోజుల్లో రూపాయికి రూపాయిన్నర వడ్డీతో చెల్లిస్తాం. వరికిపూడిశల ప్రాజెక్టుతో పీఆర్కే నాటకాలు ఆడుతున్నారు. ఈ ప్రాజెక్టు మంజూరులో కీలక పాత్ర ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుదే. ఈ విషయంలో ఆయన్ను అభినందించాలి. **- జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా అధ్యక్షుడు**

రాష్ట్రంలో రాక్షస పాలన

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది. వైసీపీ పాలనను అంతమొందించేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. టీడీపీ వారిపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరం. **- ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి**

ఎంపీగా పల్నాడు అభివృద్ధికి కృషి

ఎంపిగా ఉన్నంతకాలం పల్నాడు అభివృద్ధికి కృషి చేశాను. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి పర్యావరణ, అటవీశాఖల అనుమతులను తీసుకొచ్చా. కేంద్ర ప్రభుత్వ నిధులతో బ్రాహ్మణపల్లిలో మెడికల్ కళాశాల, నకరికల్లు వద్ద ఇజ్రాయేలు సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ప్రాజెక్టు, రూ.500 కోట్లతో జలజీవన్ పథకం, మాచర్లలో కేంద్ర విద్యాలయం సాధించాను. కేంద్రం నిధులతో 400 కిలోమీటర్ల దూరం పొలంబాటలు వేయించాను. అమరావతి రాజధానిని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. **- లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ**

రాష్ట్రంలో సైకో పాలన

రాష్ట్రంలో సైకో పాలన సాగుతుంది. పల్నాడులో వ్యక్తుల ప్రాథమిక హక్కులకు కూడా భంగం కలుగుతుంది. తండ్రి పేరు చెప్పుకుని ఒక్క చాన్స్ పేరు తో జగన్ అధికారం చేపట్టి అరాచకం చేస్తున్నారు. 100 ఇచ్చి వెయ్యి రూపాయలు లాగేస్తున్న జగన్‌ను ఈసారి ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. షర్మిల, సునీత ప్రశ్నలకు జగన్ ముందు సమాధానం చెప్పాలి. దేవుడిని కూడా వదలకుండా టెంకాయల రూపంలో దోపిడీ చేస్తున్నారు.

- జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల అభ్యర్థి

దొంగల ముఠా లీడర్ జగన్

జగన్ ఒక నియంత. బ్రిటీష్ వారిని తలపించేలా పాలన చేస్తున్నాడు. బెయిల్‌పై బయటకు వచ్చి అధికారం చెలాయిస్తున్నాడు. దేశంలోనే అధిక సంపన్నుడు కావాలనే ఆశతో అవినీతి సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. దొంగల ముఠాకు లీడర్ జగన్. కులాలు, మతాలు, పార్టీలను కూడా వదిలిపెట్టడం లేదు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెట్టేందుకే జగన్ పూనుకున్నాడు.

- కన్నా లక్ష్మీనా రాయణ, మాజీ మంత్రి

వైసీపీతో పదేళ్లు వెనక్కి

వైసీపీ పాలనతో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లింది. పల్నాడులో వైసీపీ నేతలు ఏడాదికి మూడు వేల కోట్ల అవినీతి సంపాదన మరిగారు. పెదకూరపాడులో నెలకు 30 నుంచి 40 కోట్ల ఇసుక దందా జరుగుతుంది. వరికిపూడిశెల పూర్తి చేసి 2024లో ఓట్లు అడుగుతానన్న పిన్నెల్లి ఇప్పుడేమి సమాధానం చెబుతాడు.

- గాదె వెంకటేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు



మహిళల నినాదాలు

- వైసీపీ నరహంతకులను వదలిపెట్టం
- సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- కష్టపడండి.. భవిష్యత్‌కు బంగారు బాట వేస్తా
- దాచేపల్లి రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు

పిడుగురాళ్ల, దాచేపల్లి(నరసరావుపేట), గుంటూరు సిటీ, గుంటూరు(ఆంధ్రజ్యోతి), మార్చి 2: పల్నాడులో వైసీపీ రక్తం పారించింది.. దానిని ఆపేసి.. నీటిని పారిస్తాం.. పల్నాడుకు నీరందిస్తాం.. అని టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పారు. శనివారం దాచేపల్లిలో రా.. కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. జగన్ పాలనలో పల్నాడులోని ఒక్క సాగు, తాగు నీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. వరిక పూడిశెల అనుమతులు తీసుకువచ్చిన లావు శ్రీకృష్ణ దేవరాయలు పర్యవేక్షణలోనే ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి ఏడాదిలో పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. బుగ్గవాగు నుంచి పిడుగురాళ్ల, దాచేపల్లి పట్టణాలకు తాగునీరు అందిస్తామన్నారు. తంగెడ, కొత్తపల్లి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామ న్నారు. వాటర్ గ్రిడ్‌ను పూర్తి చేసి ఇంటింటికి నీరు ఇస్తామన్నారు. గోదావరి నీటిని సాగర్ కుడికాలు వకు తలరించే ఎత్తి పోతల పథకాన్ని పూర్తి చేసి కరువు నివారిస్తామని తెలిపారు. పల్నాడు జిల్లాలో టీడీపీకి చెందిన 30 మందిని వైసీపీ ప్రభుత్వం హతమార్చిందని, ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా నరహం తకులను అణగతొక్కుతామన్నారు. కులం, మతం పక్కన పెట్టి, పల్నాడు పరిరక్షణకు కదలి రావాలని పిలుపిచ్చారు. పల్నాడు పౌరుషాన్ని, బ్రహ్మనా యుడుని స్ఫూర్తిగా తీసుకుని రానున్న 40 రోజులు కృషి చేసి టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. అహంకారంతో ఇష్టాను సారం రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.



చంద్రబాబును సత్కరిస్తున్న జనసేన నేతలు గాదె, బోనబోయిన

ఉప్పొంగిన జనసంద్రం

రా.. కదలిరా సభలో ఉప్పొంగిన జనసంద్రాన్ని చూసి చంద్రబాబు ఖుషీ అయ్యారు. యరపతినేని ఆధ్వర్యంలో జరిగిన సభ విజయవంతమైంది. సుమారు లక్ష మంది వరకు తరలివచ్చినట్లు తెలుస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా మహిళలు, యువకులు, రైతులు స్వచ్ఛందగా సభకు తరలి వచ్చారు. నేతలు అనుకున్న దాని కంటే ఎక్కువ మంది సభకు హాజరయ్యారు. సభలో నేతలు, ముఖ్యంగా చంద్రబాబు ప్రసంగాలకు యువకులు, మహిళలు చాలా సందర్భాల్లో కేరింతలు కొట్టారు. జగన్‌ని చంద్రబాబు విమర్శించినప్పుడల్లా సభికులు ఈలలు వేశారు. మాచర్ల నియోజక వర్గంలో జరుగుతున్న అవినీతి, అరాచకం గురించి మాట్లాడినప్పుడు అనూ హ్యమైన స్పందన వచ్చింది. గురజాల యరపతినేని శ్రీనివాసరావు గురించి ప్రస్తావన రాగానే పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నాది.. పవన్‌ది ఒకటే దారి.. మా ఇద్దరి ఆలోచన ఒకటే అంటూ పవన్ గురించి చంద్రబాబు అన్నప్పుడు జనసేన కార్య కర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. సభకు అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ ఏర్పాట్లు చేయడంలో యరపతినేని వెనకడుగు వేయలేదు.

యరపతినేనిని మరిచిపోను

పల్నాడు జిల్లా వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటూ ధీటుగా పోరాడుతున్న గురజాల ఇన్‌ఛార్జ్ యరపతినేని శ్రీనివాసరావుని తాను ఎప్పుడూ మరిచిపోనని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు స్పష్టం చేశారు. శనివారం రాత్రి దాచేపల్లిలో రా... కదలిరా సభలో చంద్రబాబు ఈ ప్రకటన చేయగానే సభా ప్రాంగణమంతా హర్షధ్వానాలతో మారుమోగింది. యరపతినేని జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. మై ఎమ్మెల్యే ఈజ్ యర పతినేని అంటూ పోస్టర్లు ప్రదర్శించి ఉత్సాహం చాటారు. చం ద్రబాబు మాట్లాడుతూ యరపతినేని ఇక్కడే ఉండి పోరాడుతు న్నారు. 13 మందిని చంపారని ఆయన పడిన ఆవేదన వర్ణనాతీతం. ఆ బాధ అంతా నా కళ్ల ముందు కదులాడుతున్నది. టీడీపీ నాయకులు, కార్యకర్తలను కాపాడుకొనేందుకు యరపతినేని త్యాగాలు చేస్తున్నారు. అలాంటి యరపతినేనిని తాను మరిచి పోనన్నారు. అలానే జూలకంటి బ్రహ్మరెడ్డి కూడా వీరోచితంగా పోరాడుతున్నారు. మాచర్లలో ఈ దఫా ఆయన గెలుపు తథ్యమ న్నారు. అలానే జీవీ ఆంజనేయులు పల్నాడులో సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు నూటికి నూరు శాతం టీడీపీ జనసేన గాలి వీస్తున్నది. రాబోయే రోజుల్లో ఇది తుపానుగా మారుతుంది. ఎవరైనా వస్తే కొట్టుకుపోతారని హెచ్చరించారు.



వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు



అరాచక రాజ్యం పోవాలి

పల్నాడులో అరాచక రాజ్యం పోవాలి. ప్రజా రాజ్యం రావాలి. మాచర్లలో మారీ చుడు చేయని దోపిడీ.. కబ్జా ఉందా? గ్రానైట్ లారీలకు కప్పం కట్టాల్సిందే. మాచర్ల వీడి అబ్బ సొత్తా.. ఎస్సీ ఎమ్మెల్యేలను మారుస్తున్న జగన్‌కు మాచర్ల ఎమ్మెల్యేను మార్చే దమ్ముందా. ఎమ్మెల్యే తమ్ముడి దందాలు, అక్రమాలు, మద్యం, రేషన్ మాఫియాకు అడ్డేలేదు. ఇంత జరుగుతుంటే జగన్ ఏం పీకుతున్నాడు. ఎమ్మెల్యే 140 ఎకరాలు పోరంబోకు భూమిని, చివరకు దేవాలయం భూమిని కూడా కబ్జా చేశాడు. అక్రమార్జనతో హైదరాబాద్‌లో ప్యాలెస్ కడుతున్నాడు. మాచర్లకు బ్రహ్మారెడ్డి వచ్చారు.. పులి లాగా తిరుగుతు న్నాడు. పులిని చూసి మేకలు పారిపోతున్నాయని చంద్రబాబు తెలిపారు.

గురజాలలో కాసుల మహేష్‌రెడ్డి పేరు సార్థకం చేసుకున్నాడు. సున్నపురాయి, ముగ్గురాళ్ల వ్యాపా రులు, గ్రానైట్ లారీలు కప్పం కట్టాల్సిందే. దోచిన సంపాదనతో నరసరావుపేటలో షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నాడు.

వినుకొండలో బొల్లా లెక్క తేలుస్తాం. వినుకొండను పిండుతున్న అనకొండ ఆయన. ముస్లిం, వైశ్యుల భూములను కబ్జా చేశాడు. బినామీ పేర్ల తో పొలాలు కొని అధిక ధరకు ప్రభుత్వానికి ఇచ్చి రూ.100 కోట్లు దోచుకున్నాడు. గిట్టుబాటు ధర కావాలని అడిగిన రైతును చెప్పుతో కొడతానని బెదిరించాడు.

చిలకలూరిపేటలో రజని సైబారాబాద్ మొక్క ఈమే సీటును చింపేశారు. గుంటూరు నుంచి పోటీచేయబోతున్న రజని అక్కడ కూడా ప్యాకప్పే. ఈమె మళ్లీ సైబరాబాద్‌కే పోతుంది.

అంబోతు అంబటి సత్తెనపల్లిలో రంకెలు వేస్తాడు. ఇరిగేషన్ మంత్రిగా ఒక్క పిల్ల కాల్వ కూడా తవ్విం చలేదు. నన్ను, పవన్ కల్యాణ్‌ను విమర్శించడమే ఆయన పని. శాస్వితంగా రంకే వేయకుండా చేస్తాం.

పెదకూరపాడులో శాండ్ శంకర్రావు ఇసుక మాఫియా నడుపుతున్నాడు. కొట్టేసిన సొమ్ములో జగన్‌కు వాటా ఇస్తున్నాడు. 400 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించాడు.

నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి అరాచకవాది. ప్రతి పనికి పర్సంటేజ్ ఇవ్వాలి. అయనకు కప్పం కట్టందే ఏ పని కాదు.



చంద్రబాబుతోనే భవిష్యత్

రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు అవసరం ఎంతో ఉంది. చంద్రబాబు సీఎం అయితే తప్ప రాష్ట్రానికి వెలుగు రాదు. పోలవరం, వరికపూడిశెల ప్రాజెక్టులు పూర్తి చంద్రబాబుతోనే సాధ్యం. వరికపూడిశెల ప్రాజెక్టు సాధనకు కృషి చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు టీడీపీ అభ్యర్థులందరినీ గెలిపించుకోవాలి. వైసీపీ నేతలు భాష మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు.

- మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యే

వైసీపీ ఓటమి ఖాయం

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ ఓటమి ఖాయం. ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. టీడీపీని గెలిపించి వైసీపీని సాగనంపేందుకు టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారు.

- కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే

రాష్ట్రంలో కులాల కుంపటి

కులాల కుంపటితో రాష్ట్రంలో జగన్ పాలన సాగిస్తున్నాడు. పల్నాడులోనూ కుల రాజకీయం చేస్తున్నాడు. టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలందరూ కోరు కుంటున్నారు.

- బోనబోయిన శ్రీనివాసయాదవ్, జనసేన నేత

రాష్ట్రంలో దుష్టపాలన

ఓటమికి జగన్ సిద్ధమవ్వాలి. వైసీపీని ఇంటికి పంపేందుకు టీడీపీ సంసిద్ధంగా ఉంది. రాష్ట్రంలో వైసీపీ పాలన దుష్ట పాలనను మైమరిపిస్తోంది.

- డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నరసరావుపేట ఇన్‌చార్జి


ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

నేడు పల్స్‌పోలియో

జిల్లా వ్యాప్తంగా 1,840 బూత్‌ల ఏర్పాటు : కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2 : జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్‌పోలియోపై అవగాహన కల్పించేందుకు శనివారం ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లావ్యాప్తంగా ఈ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు సుమారు 2.40లక్షల మంది ఉన్నారని, అందుకోసం 1,840 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 7,500 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మొబైల్ బృందాలతోపాటు 48 ట్రాన్సిట్ బృందాలను ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నాయని తెలిపారు. వలస జనాభా, సంచార జాతులు, మురికివాడలు, ఇటుక బట్టీలు, ఇతర మారుమూల ప్రాంతాలపైనా దృష్టిపెట్టి అక్కడి పిల్లలకు కూడా చుక్కలను వేయించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే పుట్టినబిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయించేలా చూడాలన్నారు. పీహెచ్‌సీల స్థాయిలో ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ వలంటీర్ల భాగస్వామ్యంతో వందశాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని, సోమ, మంగళవారం మిగిలిపోయిన పిల్లలకు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాల్లోను, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ల వద్ద మొబైల్ టీంల ద్వారా చుక్కలు వేయిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పరీక్షలు


పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఒంగోలు(విద్య), మార్చి 2: జిల్లాలో జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 18,128 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 19,082 మంది హాజరుకావాల్సి ఉండగా 954 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 16,479 మందికిగాను 15,846 మంది హాజరు కాగా 633మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2,603 మంది గాను 2,282 మంది హాజరు కాగా 321 మంది గైర్హాజరయ్యారు. ని మిషం లేటైనా పరీక్షకు అనుమతించలేదు. విద్యార్థులు ఉదయం 8.30కు ప రీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. ఆర్‌ఐఓ, డీఐఈఓ, డీఈసీ సభ్యులు ఎనిమిది కేం ద్రాలు, స్క్వాడ్ అధికారులు 42 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

కొనసాగిన సర్వర్ సమస్య

రెండు రోజుల్లో కేవలం 11.86శాతం మందికే అందిన వైనం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 2: జిల్లాలో రేషన్ పంపిణీ మందకొడిగా సాగుతోంది. రేషన్ పంపిణీకి సర్వర్ అడ్డంకిగా మారింది. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సర్వర్ డౌన్ కావడంతో సరుకుల పంపిణీ ఆలస్యమవుతోంది. జిల్లాలో 6,70,571 తెల్లరేషన్ కార్డులు ఉండగా శనివారం సాయంత్రం ఐదు గంటల సమయానికి 79,559 మంది కార్డుదారులకు మాత్రమే సరుకులు అందాయి. అంటే కేవలం 11.86శాతం మందికి మాత్రమే చేరాయి. అయితే గత ఐదారు నెలల నుంచి నిరంతరం సర్వర్ సమస్య ఏర్పడుతుండటంతో రేషన్ పంపిణీలో మరింత జాప్యం జరుగుతున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు. దీంతో కార్డుదారులు అధిక సమయం రేషన్ కోసం మొబైల్ వాహనాల వద్దనే ఉండాల్సి వస్తోంది.

టీడీపీతోనే పేదల భవిష్యత్


పామూరులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

పామూరు, మార్చి 2 : టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళా శక్తి సూపర్‌సిక్స్ పథకాలతో పేదలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ అన్నారు. టీ డీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర, మండల అధ్యక్షు డు పువ్వాడి ఆదేశాల మెరకు పట్టణంలోని తూర్పువీధిలో, ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పథకాల గు రించి ఇంటింటికీ ప్రచారం చేసి పథకాల వలన పొందే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. పేదల బతుకుల్లో వెలుగులు నిం పుతానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నవరత్నాలంటూ మరోపక్క పన్నులు, బస్సు, కరెంట్ చార్జీలతో అన్నివర్గాల పేద, మధ్యతరగతి ప్రజలకు వాతపెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓటుతో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రను గెలిపించుకోవడంతో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దరిశి రాము, ఎంపీటీసీ మాజీ స భ్యుడు ఇర్రి కోటిరెడ్డి, గుత్తి మహేష్, ఇర్రి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. కాగా పట్టణంలోని మరోవీధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా కమిటీ నాయకులు సయ్యద్ అమీర్‌బాబు, చినహజరత్, తిరుపతయ్య, హరి, బంకా యోబు, కే చెన్నయ్య పాల్గొన్నారు. మోట్రావులపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ ఎస్సీసెల్ అధ్యక్షుడు డోలా శేషాద్రి, సత్యం, మోషే, మహేష్ పాల్గొన్నారు.


టీడీపీదే విజయం

పీసీపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ముద్దపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు మాల్యాద్రి అన్నారు. మండలంలోని పాతముద్దపాడులో శనివారం తెలుగుదేశం, జనసేన ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఇ ల్లిల్లూ తిరిగి బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రా మాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరిగి రా ష్ట్రం అన్ని రంగాల్లో ముందుందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కిపోయిందన్నారు. అభివృద్ధి లేకపోగా.. అప్పులలో అగ్రగామిగా నిలిపి వైసీపీ చేతగాని పా లనను బయట పెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో డాక్టర్ ఉగ్రను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకొని నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్ర జలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మా చర్ల, ఇజ్రాయెల్, నానిబాబు, ఇస్మాయిల్, మరియమ్మ, దీవెనమ్మ, జీవమ్మ, బుజ్జి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిగిలేదేమీ లేదు..!

- రైతు కంట కన్నీరు
- మొదట్లో మిచౌంగ్ తుఫాన్
- ఆపై తెగుళ్లు, చీడపీడల బెడద
- కీలక వేళ వెంటాడిన వర్షాభావం
- గణనీయంగా తగ్గిన దిగుబడులు, ధరలు
- మిర్చి రైతుకు వైరస్ పోటు
- అదుపు చేసేందుకు పడరాని పాట్లు
- దిగుబడి తగ్గిందని రైతుల ఆందోళన
- మొత్తంగా రూ.400 కోట్లకుపైగా నష్టం


దోర్నాలలో తెగులు సోకిన మిరప తోట


వేములబండలో నల్లి తెగులుతో వదిలేసిన మిరప

ఒంగోలు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా రైతాంగానికి ఈ ఏడాది అంతగా కలిసిరాలేదు. ఖరీఫ్, రబీ సీజన్లు రెంటింటిని తీవ్ర వర్షాభావం వెంటాడింది. ఫ లితంగా అధిక వ్యయ ప్రయాసాల కోర్చి రైతులు పంటలు సాగుచేయాల్సి వ చ్చింది. ఖరీఫ్‌లో సాధారణ సాగువిస్తీర్ణం సుమారు 5.42 లక్షల ఎకరాలు కా గా అందులో 3.40లక్షల ఎకరాలలో వివిధ పంటలు సాగు చేశారు. కంది సుమారు లక్ష ఎకరాలలో సాగు కాగా మిర్చి 70వేల ఎకరాలు, పత్తి 40వేలు, వరి 20వేలు, ఇతర పంటలు వేశారు. ఇక రబీలో చూస్తే తుఫాన్ వచ్చే నాటికి సుమారు రెండు లక్షల ఎకరాలలో పంటలు వేశారు. అందులో పొగాకు సు మారు 60వేల ఎకరాలలో ఉండగా 20వేల ఎకరాలలో వరి, 20వేల ఎకరాలలో మినుము, 20వేల ఎకరాలలో మిర్చి ఇతర పంటలు మిగిలిన విస్తీర్ణంలో ఉ న్నాయి. అలా తుఫాన్ నాటికి కంది, మిర్చి, పొగాకు, మినుము, వరి పత్తి వంటి పంటలు ప్రధానంగా పొలంలో ఉండగా వరుసగా మూడు, నాలుగురోజుల పాటు కురిసిన వర్షాలతో దాదాపు లక్ష ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పం టలు నీటిపాలయ్యాయి. కోత దశలో ఉన్న వరి బాగా దెబ్బతినగా చాలాచోట్ల పొగాకు ఉరకెత్తిపోయింది. తమ తమ స్థాయిలో పలు రూపాల్లో పంటలను కాపాడుకోనే ప్రయత్నం రైతులు చేశారు. దీంతో నష్టం 25శాతం మించి లేదని బావించారు.



తోట చూస్తే బాధగా ఉంది

ఈ ఏడాది నాలుగు ఎకరాల్లో మిర్చి తోట సాగు చేశాను. తేజా రకాన్ని ఎంచుకోవటం జరిగింది. అయితే ఇప్పటికే ఎకరానినికి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. ఇంకా మొదటి కోత కోయకుండానే తోటంతా తెగులు సోకింది. పెట్టుబడి ఎలా తీర్చాలో అర్థం కావటం లేదు.

- సాధు ఆదిరెడ్డి, మిర్చి సాగు రైతు, ఉమామహేశ్వర అగ్రహారం

పెద్ద దోర్నాల మండలంలో ప్రధానంగా పత్తి, మిరప పైర్ల సాగుకు రైతులు మొగ్గు చూపారు. ఐదారేళ్లగా పత్తిపై ఎ ర్రనల్లి దాడి చేయడంతో తీవ్రంగా నష్ట పోయారు. దీంతో ఈ ఏడాది కేవలం 700ఎకరాల్లో మాత్రమే పత్తి సాగు చేశారు. అయితే ఈ ఏడాది కూడా లాభాలేమీ రాలేదు. సుమారు 6,000 ఎకరాల్లో మిర్చి నాట్లు వేశారు. బోర్ల కింద జూలై, ఆ గస్టులో సాగు చేసిన మిరప ఏపుగా పెరిగింది. బాగా కాపుకొచ్చింది. అయితే కాయలు కోసిన తర్వాత 75శాతం తాలుగా మారాయి. దీంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. పండించిన పంట మందులకు, కూలీల ఖర్చుకు కూడా రావని గగ్గోలు పెడుతున్నారు.

- ముండ్లమూరు మండలంలో రైతులు సాగుచేసిన మిర్చితో టలకు తెగుళ్ల సోకి విలవిలలాడిపోతున్నారు. గతేడాది ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది రెట్టింపు సాగు చేశారు. దాదాపు రబీ, ఖరీఫ్‌లో కలిపి 4,400 ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. కాగా తెగుళ్ల కొంపముంచాయి. ప్రధానంగా ఆకు ముడత, నల్లి, జెమినీ వైరెస్ సోకాయి. తోటలు ఎదుగుదలకు వచ్చి పూత, పింద దశలో ఉన్న తోటలతో పాటు మొదటి కోత దశలో సైతం విపరీతమైన తెగుళ్ల సోకాయి. దిగుబడులు చూస్తే దారుణంగా పడిపోయాయి. దీం తో ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతుల ప రిస్థితి కొంత ఇబ్బందికరంగా మారింది.

- జిల్లాలో రైతులకు ఈ ఏడాది కూడా కడగండ్లు తప్పడం లేదు. భూమిని, రెక్కల కష్టాన్ని నమ్మి సేద్యం బాట పట్టిన అన్నదాతలకు అప్పులు పెరగడం మినహా మిగిలేదేమీ లేకుండా పోతోంది. ఏడాది పొడవునా ఇంటిల్లిపాది రెక్కల కష్టం, లక్షల పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారుతోంది. ఒక అంచనా ప్రకారం కీలక పంటలైన మిర్చి, కంది, మినుము, పొగాకులకు సంబంధించి సుమారు రూ.400కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం పైర్లు చివరిదశలో ఉండగా చాలావరకు ఉత్పత్తులు ఇళ్లకు చేరుతున్నాయి. శనగ కొన్నిచోట్ల దెబ్బతినగా కొంతమేర మాత్రం పర్వాలేదనిపిస్తోంది. తక్షణ నష్టం కన్నా రావాల్సిన దిగుబడులు రాక అధికంగా నష్టపోతుండగా మిర్చిరైతుకు అపారనష్టం జరిగింది. ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తెచ్చిన అప్పులెలా తీర్చాలో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి.


తమ్మలూరులో మిరప తోటకు సోకిన బొబ్బర తెగులు

తెగుళ్లు, చీడపీడల దాడి

కాగా తుఫాన్ పోయాక ఒక్కసారిగా పంటలపై చీడపీడల దాడి పెరిగింది. మిర్చిపై ఆకుముడత, కొమ్మతెగులు, జెమిని వైరస్ వంటివి సోకి పైరుగిడసబారి ఎదుగుదల లేకుండాపోయింది. ఉన్న కాయలు రాలిపోయాయి. డిసెంబరు, జనవరిలో వచ్చేకాయలు కీలకం కాగా మొక్కలు ఎదుగుదల ఆగిపోవడంతో సగం దిగుబడి కూడా రాలేదు. అలా సుమారు 50వేల ఎకరాలలో ఎకరాకు రూ.40వేల వంతున చూసినా దాదాపు రూ.200కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇక కంది, మినుము పూత, పిందె రాలిపోయాయి, సాధారణంగా ఎకరాకు ఐదారు క్వింటాళ్లు వచ్చేవి ప్రస్తుతం రెండు క్వింటాళ్లు మించి రావడం లేదు. ఎకరాకు కందిలో రూ.20వేలు వంతున రూ.50వేల ఎకరాలకు చూసినా రూ.100 కోట్లు, మినుములో ఎకరాకు రూ.30వేల వంతున చూసినా 20వేల ఎకరాలలో రూ.60కోట్లు నేరుగా రైతులు నష్టపోయారు. ఇక పొగాకులో ముదురు తోటల్లో రెండు కోట్లు(ఆకు రెలుపు) నష్టం జరగ్గా ఎకరాకు రెండు, క్వింటాళ్ల వంతున సుమారు 20వేల ఎకరాల్లో నష్టం జరిగింది. అలా పొగాకు రైతులు దాదాపు రూ.50 కోట్ల మేర నష్టపోయారు. ఇక పంటల రక్షణ కోసం కూడా భారీగా రైతులు వ్యయం చేయాల్సి వచ్చింది.

కొంపముంచాయి



ఈ ఏడాది ఐదు ఎకరాల్లో మిర్చి తోటలను సాగు చేశాను. ఎకరానికి రూ.1.50లక్షల వరకు పెట్టుబడులు పెట్టాను. తీరా పూత, పిందె దశలో వచ్చేసరికి నల్లి, బొబ్బర తెగుళ్లు సోకాయి. దీంతో మిరప చెట్టు అంతా వడబడిపోయింది. దీంతో పూత, పిందె పూర్తిగా రాలిపోయాయి. పంట కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదు.

- కాసా అంజిరెడ్డి, మిర్చి సాగు రైతు, తమ్మలూరు

గణనీయంగా తగ్గిన దిగుబడులు, ధరలు

మిరపలో సాధారణంగా వాతావరణం అనుకూలంగా ఉంటే ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. కాని ఇప్పుడు ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్ల మాత్రమే వస్తున్నాయి. గతేడాది ఈ సమయంలో క్వింటాలు ధర రకాన్ని బట్టి రూ.18,000ల నుంచి రూ.24,000ల వరకు పలికింది. ఈ ఏడాది రూ.12,000ల నుంచి 16,000ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది పండిన పంట చాలామంది శీతల గిడ్డంగులలో నిల్వ చేశారు. గిట్టుబాటు ధర లభించకపోయినా ఏసీల ఖర్చు తడిసిమోపెడవుతోందని నష్టాలకు విక్రయిస్తున్నారు. ఏ విధంగా చూసిన మిరప రైతు తీవ్రంగా నష్టపోయారు.


సగానికి పైగా తాలుకాయలుగా మారిన మిరప

మహీధర్‌రెడ్డిని కలిశారు..మద్దిశెట్టి, సుధాకర్‌బాబును వదిలేశారు

- వైసీపీ నేతల పోకడపై పార్టీ శ్రేణుల్లోనే అసంతృప్తి, అనుమానాలు
- చెవిరెడ్డి తీరుపై గుర్రు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధికార వైసీపీ అధిష్ఠానం అనుసరిస్తున్న వ్యవహారశైలి ఆ పార్టీశ్రేణుల్లోనే తీవ్రమైన అనుమానాలు, అసంతృప్తికి కారణమవుతోంది. టికెట్ లేదు, పార్టీ పదవి లేదు పొండి అంటూ బయటకు పంపిన నేతల్లో కొందరి ఇళ్లకు అగ్ర నేతలు క్యూకొట్టడం, కొందరిని పట్టించుకోకపోవటం అందుకు కారణమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటికి ముగ్గురు ఎమ్మెల్యేలకు వారి స్థానాల్లోనే గాక వేరేచోట కూడా పోటీకి అవకాశం ఇవ్వకుండా జగన్ పక్కనబెట్టారు. అందులో ఒకరైన కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కలిసేందుకు శనివారం అరడజను మందికిపైగా ముఖ్యనాయకులు ఆయన ఇంటికెళ్లారు. కానీ దర్శి, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలు వేణుగోపాల్, సుధాకర్‌బాబులను కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. వీరిలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టినైతే మీరు దర్శిలో పార్టీకి సహకరించాలని అడిగిన నాథుడే లేరు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలకు వేరే స్థానాల్లో పోటీకి అవకాశం ఇచ్చిన జగన్ దర్శి, ఎస్ఎన్‌పాడు, కందుకూరు ఎమ్మెల్యేలకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. వారి స్థానాలతోపాటు ఎంపీ అభ్యర్థులు కూడా ప్రచార కార్యక్రమంలోకి రంగంలోకి వచ్చారు. పైగా 10వ తేదీ మేదరమెట్ల సమీపంలో సిద్ధం సభను ప్రతిష్ఠాత్మకంగా జరపాలని నిర్ణయించుకున్నారు. అందులోభాగంగా శనివారం సిద్ధం సభ నిర్వహణపై ఒంగోలులో సమావేశం పెట్టిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అనంతరం మాచవరం వెళ్లి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కలిశారు. ఆయన ఒక్కడే కాకుండా నెల్లూరు జిల్లాలో మంత్రిగా ఉన్న గోవర్ధనరెడ్డిని, నెల్లూరు ఎంపీ ఆదాలని, మధుసూదన్ యాదవ్, ఎంపీ బీద తదితరులను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. మహీధర్‌తో కాసేపు ఏ కాంతంగాను తర్వాత అందరి సమక్షంలోను సాయిరెడ్డి మాట్లాడారు. పార్టీకోసం పనిచేయండి, మీకు మంచి భవిష్యత్తు ఉంటుందంటూ వీరు తొలుత చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత అభ్యర్థుల్లో చేర్పులు, మార్పులు ఉండొచ్చు కదా అని కూడా ఆయనతో అన్నట్లు తెలిసింది. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి పోటీచేయబోతున్నందున ఆయన కొద్దిసేపు ప్రత్యేకంగా కూడా మహీధరరెడ్డితో మాట్లాడారు. తన మనసులోని బాధను మహీధరరెడ్డి సూటిగానే వ్యక్తం చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ప్రజలతో తనకున్న అనుబంధాన్ని, తన కుటుంబ అనుబంధాన్ని విస్మరించటాన్ని ఏ రకంగా చూడాలని కూడా ప్రశ్నించినట్లు తెలిసింది. తన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై మహీధర్‌రెడ్డి చిక్కుడు దొరకడు అన్న చందంగానే సమాధానాలు చెప్పినట్లు తెలిసింది.


మహీధర్‌రెడ్డిన కలిసిన వైసీపీ నాయకులు

కనిపించని ఆ ఇద్దరు..

ఇదే సమయంలో జిల్లాలోని దర్శి, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలను నాయకత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. సిద్ధం సభ నేపథ్యంలో వారితో కూడా మాట్లాడాలన్న ఆలోచన కూడా చేసిన దాఖలాలు లేవు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, ఆయన అనుచరులైతే ఈ విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పోటీ చేయబోతున్న అభ్యర్థికానీ రాష్ట్ర నాయకులు గానీ మద్దిశెట్టిని దర్శి వెళ్లి పార్టీ కోసం పనిచేయమని కోరిన దాఖలాలు లేవు. సిద్ధం సభ కోసమైనా ఆయన్ని పిలిచి మాట్లాడాలన్న ఆలోచన కూడా చేసినట్లు కనిపించలేదు. అదే సమయంలో తనను తప్పించినా రాష్ట్ర పార్టీకి టచ్‌లోనే ఉన్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబును కూడా పట్టించుకోకపోవడం దారుణం. ఆరంభంలో మంత్రి నాగార్జున సుధాకర్‌బాబుకు ఫోన్ చేయడం ఆయన ముక్తసరిగా సమాధానం చెప్పడం జరిగింది. నియోజకవర్గంలో ఇంతవరకు మంత్రి నాగార్జునతో పాటు ఒక్క కార్యక్రమంలోను పాల్గొనలేదు. చివరికి శనివారం విజయసాయిరెడ్డితో సహా ఇంతమంది నాయకులు వచ్చినా కార్యక్రమంలో ఆయన కనిపించలేదు. ఈ సమావేశానికి ఆయన్ను, మద్దిశెట్టిని పిలిచిన దాఖలాలు కూడా లేవు. శనివారం ఒంగోలు వచ్చిన నాయకులు అల్లంత దూరంలో ఉన్న మహీధర్‌రెడ్డి ఇంటికి క్యూ కట్టారే కానీ వీరిద్దరినీ కనీసం సంతృప్తి కోసమైనా కలిసే ప్రయత్నం జరగలేదు. అలాగే ఇప్పటివరకు పర్చూరు ఇన్‌చార్జిగా ఉండి ప్రస్తుతం ఆ పదవి నుంచి తొలగించబడి అసంతృప్తితో ఉన్న ఆమంచిని కూడా అధిష్ఠానం పట్టించుకోలేదు. మిగతా వారిని వదిలేసి కేవలం ఒక సామాజికవర్గం నాయకుని కోసమే అధిష్ఠానం పనిచేస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆ పార్టీ శ్రేణులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

చెవిరెడ్డి పోకడపైనా..

ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా జగన్ నిర్ణయించిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి వ్యవహారశైలిపై కూడా ఆ పార్టీ శ్రేణులు ముఖ్యంగా ద్వితీయశ్రేణి నాయకత్వం అనుమానాలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎంపీగా పోటీచేస్తున్న చెవిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థుల చుట్టూ తిరుగుతున్నారే తప్ప పార్టీలోని ఇతర నాయకులను పట్టించుకోవటం లేదన్న అసంతృప్తి ప్రారంభమైంది. అదే సమయంలో టికెట్ లభించని ఎమ్మెల్యేలు మద్దిశెట్టి, సుధాకర్‌బాబుల మద్దతు పొందేందుకు కూడా ఆయన పెద్దగా ప్రయత్నించలేదని తెలుస్తోంది. మహీధర్‌రెడ్డి వద్దకు అంతమంది నాయకులు క్యూ కడితే ఇక్కడ పోటీలో ఉన్న చెవిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిని తప్ప ఎవరికీ కన్నెత్తిచూడకపోవటం చర్చగా మారింది. ఇటీవల ఆయన ఎమ్మెల్యే అభ్యర్థులతో స మావేశమై మీకు రాష్ట్ర పార్టీ ఇచ్చే సహకారానికి అతీతంగా తనవంతు ఆర్థిక తోడ్పాటునిస్తానని చెప్పినట్లు సమాచారం. అందులో భాగంగా కొంతమొత్తాన్ని ముందస్తుగా కూడా వారికి పంపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన విజయవాడ నుంచి రావటం పోవటం వస్తేగిస్తే ఎమ్మెల్యే అభ్యర్థులతో మాట్లాడుకోవటం తప్ప బలమైన ఇతర నాయకుల వైపు కూడా కన్నెత్తి చూడలేదు. దీంతో భవిష్యత్తులో కూడా చెవిరె డ్డి పంథా ఇలానే ఉంటుందని తమకెలాంటి గుర్తింపు ఉండదని కిందిస్థాయి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

లోకేష్ పర్యటనపై తర్జనభర్జన

- 7వతేదీ నుంచి షెడ్యూల్
- శివరాత్రితో ఇబ్బంది అంటున్న నేతలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)



జిల్లాలో వాయిదాపడిన లోకేష్ శంఖారావం కార్యక్రమం నిర్వహణపై టీడీపీలో తర్జనభర్జనలు ప్రారంభమయ్యాయి. ఈనెల 7వ తేదీ నుంచి కార్యక్రమం ఉంటుందని శనివారం లోకేష్ కార్యాలయం నుంచి జిల్లాలోని కొందరు నాయకులకు సమాచారమందింది. గతంలో ప్రకటించిన ప్రకారం ఎర్రగొండపాలెం నుంచే కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అయితే 8వ తేదీ శివరాత్రి పండుగ కావున ఇబ్బందని మరోతేదీకి మార్చాలని స్థానిక నేతలు సూచించినట్లు తెలిసింది. వైపాలెం నియోజకవర్గం శ్రీశైలానికి దగ్గర కావటంతో శివరాత్రి తర్వాత కార్యక్రమం పెట్టుకోవాలని ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు సూచించినట్లు తెలిసింది. గిద్దలూరు ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జి నారాయణరెడ్డిలు కూడా అదే సమాచారం పార్టీకి ఇచ్చినట్లు తెలిసింది. దీంతో శంఖారావం కార్యక్రమ పునఃప్రారంభంపై రాష్ట్ర నాయకత్వం తర్జనభర్జనలు పడుతోంది.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

అద్దంకిటౌన్, మార్చి 2: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అద్దంకిలో నాలుగు కేంద్రాలలో పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగాయి. పట్టణంలోని శ్రీప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, విశ్వభారతి, శ్రీచైతన్య సాధన గోవిందాంబిక పర్వమేశ్వరి జూనియర్ కళాశాలలో మొత్తం 858 మంది విద్యార్థులకు గాను 823 మంది హాజరయ్యారు. 35 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు అధికారులు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండయ్య

చీరాల, మార్చి 2: వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సమిష్టి కృషి అవసరం.. అందుకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అడుగులు వేద్దామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ నటించిన సమరసింహారెడ్డి చలన చిత్రం రీ రిలీజ్ సందర్భంగా అభిమానులు స్థానిక సురేష్‌మహల్ థియేటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొండయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరపాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ బాబాయ్ కేసులో అబ్బాయ్ పాత్రను బహిర్గతం చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. తొలుత ఆ కేసును సీబీఐకి అప్పగించాలన్న జగన్ తరువాత వద్దనటంలో ఆంతర్యాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత జగన్‌పై ఉందన్నారు. ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారన్నారు.

బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

చినగంజాం, మార్చి 2: రాష్ట్రంలో బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో చినగంజాం మండల టీడీపీ బీసీ సంఘం అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామానికి చెందిన వైసీపీ బీసీ నేతలు శనివారం టీడీపీలో చేరారు. పల్లెపాలెంకు చెందిన బీసీ నేతలు అవనిగడ్డ గోపి, కొక్కిలిగడ్డ గోవర్ధన్, వీర్రాజు, నాగశ్రీను, కళ్యాణ్, సాంబశివరావు, కొత్తబాబు, సాయి, నాగరాజు, మురళీ, స్వాములు, శివ, కార్తీక్, గోపి, సురేష్, ప్రసాద్, గోపిరాజు, శ్రీనులకు ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించారు. కాటంవారిపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రుద్రమాంబపురంకు చెందిన టీడీపీ నేతలు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య, నియోజకవర్గ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు దండుప్రోలు తిరుపతిరావు, సీనియర్ నాయకులు గొల్లపోతు వెంకటేశ్వర్లు, కొక్కిలిగడ్డ రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న కరణం వెంకటేష్

వేటపాలెం(చీరాల), మార్చి 2: ప్రాధాన్యతాక్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్టు వైసీపీ నియోజకవ్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా లబ్ధిదారులతో శనివారం వెంకటేష్ మాటాడారు. ఇంకా ఏమన్నా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ మల్లెల లలితరాజశేఖర్, బొడ్డు సుబ్బారావు, లేళ్ల శ్రీధర్, ఏవో కాశీవిశ్వనాథ్, ఏపీఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

'వ్యాపారస్తులకు అండగా ఉంటాం'

మార్టూరు, మార్చి 2: వ్యాపారస్తులు తమ వ్యాపారాలను స్వేచ్ఛగా చేసుకునే విధంగా అవకాశాలు కల్పిస్తామని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భరోసా ఇచ్చారు. శనివారం సాయంత్రం మండలంలోని ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరి మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. వారి ఉన్నతికి తప్పనిసరిగా సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాలలో వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు. వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు రాష్ట్రం దాటి వెళ్లి పోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న స్థాయి నుండి కోట్ల రూపాయల వ్యయంతో నిర్వహించే వ్యాపార రంగాలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. వైసీపీ పాలనలో అన్ని రకాలుగా వ్యాపారులపై బెదిరింపులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, కొత్తగా పరిశ్రమలు రావాలన్నా, సామాన్య, మధ్యతరగతి, చిరు వ్యాపారులు సంతోషంగా జీవించాలన్నా మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.

కార్యక్రమంలో వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలేరు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపాక హరిప్రసాద్, కన్నెగంటి శ్రీనివాసరావు, గుర్రం శ్రీను, మోటుమర్రి రామసుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి..

- సొంత చెల్లికే న్యాయం చేయలేని జగన్ ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


చెన్నుపల్లి గ్రామ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, మార్చి 2: సభలు, సమావేశాలలో అక్క చెల్లెమ్మలు అంటే ఎంతో ప్రేమ చూపించే జగన్ తన సొంత చెల్లెల్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం అడ్డరోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బల్లికురవ మండలం కొప్పెరపాలెం, ఉప్పుమాగులూరు. వేమవరం, రాజుపాలెం, కొణిదె, గంగపాలెం, పాతమల్లాయపాలెం, బల్లికురవ, కొండాయపాలెం, గుంటుపల్లి, చెన్నుపల్లి, నక్కబొక్కల పాడు గ్రామాల టీడీపీ నేతలు, బూత్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే అత్యధికంగా మెజారిటీ వచ్చేలా నేతలు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు నిరుపేదలందరికీ లబ్ధి చేకురేలా ప్రవేశ పెడుతున్న సూపర్ సిక్స్ గురించి ప్రజలకు వివరించాలన్నారు. అలాగే, రాబోయే నలభై రోజులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను గమనించి టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు.

అనంతరం గ్రామాలవారీగా గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్లు వివరాలపై చర్చించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై వారిని అడిగి తెలుసుకొన్నారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతతో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి వచ్చేందుకు క్యూ కడుతున్నారన్నారు. సొంత చెల్లెల్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు కూడా జగన్‌రెడ్డి భయపడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సీబీఐకి అప్పగించాలని గతంలో కోరిన జగన్ ఇప్పుడు ఈ కేసు గురించి అసలు పట్టించుకోవటం లేదన్నారు. తన సొంత బాబాయ్ హత్య జరిగి అయిదేళ్లయినా కేసును చేదించలేని ముఖ్యమంత్రి జగన్ అసమర్థులని అన్నారు. శవ రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. పేదలు, పెత్తందార్లు అంటు ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రికి తన సొంత చెల్లికి న్యాయం చేసే మనస్సు లేదన్నారు. హంతకులకు కొమ్ము కాస్తున్నారని, అందుకే పదే పదే ఢిల్లీ వెళ్లి కేసుల నుండి బయటపడాలని పైరవీలు చేస్తున్నారని విమర్శించారు. అరాచక ప్రభుత్వం ఇంటికి పోవాలంటే సునీతారెడ్డి చెప్పిన విధంగా జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని రవికుమార్ పేర్కొన్నారు.

సమావేశంలో గ్రామాల నేతలు మలినేని గోవిందరావు, కొండేటి ఇజ్రాయల్, గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, అమరనేని కాశీవిశ్వనాధం, గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి ఏడుకొండలు, పుచ్చకాయల సుబ్బరామయ్య, జాష్టి శ్రీరంగనాయకులు, చెరుకూరి అంజనేయులు, ధూళిపాళ్ల హనుమంతరావు, వేల్పూరి దానయ్య, గొట్టిపాటి మారుతి, కోట శ్రీనివాసరావు, గుంజి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

- భావితరాల భవిష్యత్ చంద్రబాబుపైనే
- వివేకా హత్యకేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరగాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


టీడీపీలో చేరిన యువతతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మార్చి 2 తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్య మని, బావితరాల భవిష్యత్ చంద్రబాబుతోనే ముడిపడి ఉందని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో ప ర్చూరు నియోజకవర్గంలోని పలుగ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర అన్నిరంగాల్లో వెనుకబాటుకు గుర యిందన్నారు. అభివృద్ధిలో పరుగులు తీయాల్సిన రాష్ట్రం అచేతన స్థితిలో ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అ గ్రభాగంలో ఉంటే, నేడు అధమ స్థితిలో ఉండటం విచారకరమన్నారు. రా ష్ట్రం తిరిగి గాడిన పడాలంటే విజినరీ అనుభవం ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్ళుగా అరాచకం, విధ్వసం, దోపిడీ తప్ప అభివృద్ధి లేదన్నారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌మోహన్‌రెడ్డి పాత్రపై విచారణ జరపాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం వివేకానందరెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందని ఆరోపించారు. మొదటి సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి ఆతరువాత వద్దు అనటం వెనుక ఉన్న కారణాన్ని రాష్ట్ర ప్రజలకు వివచరించాలన్నారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్టు చేయకుండా జగన్ అడ్డుపడుతున్నారన్నారు.

పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలపర్వం ఊపందుకుంది. చిన్నగంజాం మండలం పెద్దగంజాం పల్లెపాలంకు చెందిన 30 మంది యువకులు ఆసోది సుబ్బారెడ్డి, గొల్లపోతు వెంకటేశ్వర్లు, దండుప్రోలు తిరుపతిరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కఠారివారిపాలెంకు చెందిన యువకులు, ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన యువకులు, మార్టూరు చెందిన యువకులు ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కలసి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

దారిని మూసివేయించిన వైసీపీ సర్పంచ్

- ఇబ్బందులు పడుతున్న నాలుగు కుటుంబాలు


ద్రోణాదుల బీసీ కాలనీలో రోడ్డుకు అడ్డుగా కర్రలు, ముళ్ల చెట్లుతో దారిని మూసి వేయించిన వైసీపీ సర్పంచ్ భాగ్యారావు

మార్టూరు, మార్చి 2: నాలుగు కుటుంబాలు ఇంటి నుంచి బజారుకు వెళ్లడానికి వీల్లేకుండా వైసీపీ సర్పంచ్ దారిని మూసివేయించారు. శనివారం మండలంలోని ద్రోణాదుల గ్రామంలోని బీసీ కాలనీలో ఈ సంఘటన జరిగింది. సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు పంచాయతీ సిబ్బందితో మెట్టిల గంగయ్య, మెట్టిల వెంకట్రావు, అయినంపూడి వెంకటేశ్వర్లు, షేక్ చిన్న అంజమ్మల నివాసగృహాల నుంచి కుటుంబ సభ్యులు రోడ్డుపై నడవడానికి వీల్లేకుండా దారిని కర్రలతో, ముళ్లచెట్లతో మూసి వేయించారు.

ద్రోణాదుల బీసీ కాలనీలో దాదాపుగా 30కు పైగా నివాస గృహాలు ఉన్నాయి. ఈ కాలనీలో నాలుగు కుటుంబాల నివాస గృహాలు చివరన ఉన్నాయి. వారిలో వెంకటేశ్వర్లు, చిన్న అంజమ్మకు చెందిన పశువుల కొష్టాలు కూడా ఉన్నాయి. కాలనీలోని మురుగునీరు బయటకు వెళ్లేందుకు వారి ఇళ్ల వరకు సైడు కాల్వలు నిర్మించడానికి సర్పంచ్ ప్రయత్నం చేశారు. అయితే, ఎగువన ఉన్న నివాస గృహాల నుండి మురుగు నీరు తమ ఇళ్లవరకు వచ్చి సైడు కాల్వల్లో నిలిచి పోతాయని వారు పేర్కొన్నారు. తద్వారా తమకు ఇబ్బందిగా ఉంటుందని సైడు కాల్వ నిర్మాణానికి నాలుగు కుటుంబాలు నిరాకరించాయి. తమ స్థలాలను దాటి పక్కనే ఉన్న పంట పొలాల వరకు సైడు కాల్వను పొడిగిస్తే తనకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే, పొలం వరకు సైడు కాల్వల నిర్మాణానికి పొలం యజమాని అంగీకరించలేదు. కాలనీలోని మురుగునీరు అంతా తన పొలంలోకి వస్తే పంటకు నష్టం జరుగుతుందని, ఈ మురుగునీరును రాజుగారిపాలెం రోడ్డుకు మరలించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పంచాయతీ చేసుకోవాలని తన అభిప్రాయాన్ని తెలిపాడు. గత కొంతకాలంగా ఈ వివాదం సర్పంచ్‌కు, ఈ కుటుంబాల మధ్య జరుగుతున్నది. ఈక్రమంలో నాలుగు కుటుంబాలు రోడ్డు గుండా రావడానికి అవకాశం లేకుండా దారికి అడ్డుగా ముళ్లకంపను కర్రలతో కట్టించేశాడు. శనివారం సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వచ్చిన పిల్లలు ముళ్లకంప కారణంగా ఇంట్లోకి రాలేకపోయారు. పశువుల కొష్టాలకు గేదెలను కూడా తీసుకుపోలేని పరిస్థితి ఏర్పడిందని అంజమ్మ అనే మహిళ వాపోయారు.


ముళ్ల కంచెకు ఒకవైపు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు, మరోవైపు తల్లిదండ్రులు

ఈ విష యమై సర్పంచ్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా వారికి తాము వేసిన రోడ్డుపై నడిచే అర్హత లేదన్నారు. సైడు కాల్వ తీయడానికి వారు అంగీకరిం చలేదన్నారు. ఈఘటనను ఎంపీడీవో నితిన్ దృష్టికి ఆంధ్రజ్యోతి తీసుకెళ్లగా స్పందించారు. ఈవోఆర్‌డీని సంఘటనా స్థలానికి పంపించి దారికి అడ్డుగా వేసిన కర్రలను, ముళ్ల చెట్లను తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. రాత్రి 8 గంటల వరకు రోడ్డుకు అడ్డుగా వేసిన ముళ్ల చెట్లను తొలగించలేదు.

భక్తిభావంతో తిరునాళ్లను నిర్వహించాలి


శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

చినగంజాం, మార్చి 2: భక్తిభావంతో తిరునాళ్లను జరుపుకుంటూ, అశ్లీల నృత్యాలకు తావులేకుండా కార్యక్రమాలను నిర్వహించాలని చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి తిరునాళ్ళను పురస్కరించుకుని బాలకోటేశ్వర, రామకోటేశ్వరస్వామి ఆలయాల కమిటి సభ్యులతో శనివారం ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్లను జరుపుకోవాలని డీఎస్పీ సూచించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా స్టాల్స్ ఏర్పాటుచేసుకోవాలని చెప్పారు. రెండు ఆలయాల కమిటీ సభ్యులు అన్నదమ్ములుగా కలిసి తిరునాళ్లను నిర్వహించుకోవాలని, పోలీసు సహకారం అందిస్తామని చెప్పారు. తిరునాళ్లలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వేకువజామున 3గంటల వరకు జరుపుకునేలా అనుమతి ఇవ్వాలని ఆలయాల కమిటీ సభ్యులు డీఎస్పీని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమయం పొడిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయాల వద్ద ఉదయం నుంచి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఇంకొల్లు సీఐ శ్రీనివాసరావు బాలకోటేశ్వర, రామకోటేశ్వర స్వామి, ఆలయాల కమిటీ ఛైర్మన్‌లు రామిరెడ్డి, టీఎస్ఆర్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా అతిథి గృహం

చీరాల, మార్చి 2: మండలంలోని వాడరేవు సముద్రతీరంలో నిర్మించిన ప్రభుత్వ అతిథి గృహం నిరుపయోగంగా మారింది. సుమారు దశాబ్దం క్రితం రూ.17 లక్షల వ్యయంతో వాడరేవు సముద్రం తీరంలో ఈ అతిథి గృహం నిర్మాణం చేశారు. ఇప్పటికీ ఆ అతిథి గృహం ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో అది శిథిలావస్థకు చేరింది. అతిథి గృహం కింద భాగంగా మత్స్యకారులు వలలు మరమ్మతులు చేసుకునేందుకు, మందుబాబులకు అడ్డాగా మారింది. వాడరేవు తీరానికి వచ్చే పర్యాటకుల విడిదికి ప్రయివేటు రిసార్ట్‌లు, హోటళ్లు భారీగా డబ్బు వసూలు చేస్తున్నాయి. ఈక్రమంలో ప్రభుత్వ అతిథి గృహం వినియోగంలో ఉంటే కొంతమేర ఉపశమనంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఈనేపథ్యంలో నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఆ అతిథి గృహానికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని పర్యాటకులతో పాటు స్థానికులు కోరుతున్నారు.


నిరుపయోగంగా అతిథి గృహం

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి


జాండ్రపేట శివారు కాలనీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలరాం

వేటపాలెం(చీరాల), మార్చి 2: ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పాలకులు, అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం-1 పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలసి శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం చీరాల మండలం జాండ్రపేట పంచాయతీ పరిధిలో మరమ్మతులకు గురైన రోడ్లను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. అనంతరం శివారు కాలనీని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కుందేరు వెంట జీవనం సాగిస్తున్నవారికి మెరుగైన వసతి, సౌకర్యాల కల్పనపై అధికారులతో మాట్లాడారు. తదనంతరం రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్ డీఈ శేషయ్య, ఆసాది అంకాలరెడ్డి, పృద్వి ధనుంజయ, లేళ్ల శ్రీధర్, బొడ్డు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఈపూరుపాలెం(చీరాలటౌన్), మార్చి 2: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని చీరాల రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈపూరుపాలెం సమీపంలోని 216 జాతీయ రహదారిలో నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. ఈసందర్భంగా పలు వాహనాలు తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించారు. అలాగే, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

ఇంకొల్లు, మార్చి 1: మండలంలోని గంగవరం గ్రామంలో శ్రీవలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులతో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె సమత, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కరి కమలేశ్వరరావు, ఆశా వర్కర్లు వలేరు సుజాత, కవలా జయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి తరలివెళ్లిన టీడీపీ నేతలు

చినగంజాం, మార్చి 2: మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశానికి మండల పరిధిలోని ఆర్యవైశ్య నాయకులు, వాణిజ్య విభాగం నాయకులు తరలి వెళ్లారు. కడవకుదురు గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇసుకదర్శి వెళ్లారు. టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించే వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశంలో తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు ఆర్యవైశ్య నాయకులు తెలిపారు. టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు మోటుమర్రి రామసుబ్బారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట శివరామకృష్ణ, నాయకులు బెల్లంకొండ రమేష్‌బాబు, శనగపల్లి సుబ్రమణ్యం, కందేపి సతీష్, పొట్టి రమేష్‌బాబు, బయ్యా సతీష్, చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు, తదితరులు ఆత్మీయ సమావేశానికి తరలివెళ్లారు.

దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు పెన్షను ఇవ్వాలి

మార్టూరు, మార్చి 2: దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు పెన్షను ఇవ్వాలని, గృహ నిర్మాణం కోసం నిధులను రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని దివ్యాంగుల కమిటి సమావేశంలో తీర్మానం చేశారు. మార్టూరులో విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం మండలంలోని దివ్యాంగుల కమిటీ సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడిగా మహ్మద్ బాషా, మండల అధ్యక్షుడిగా ఉప్పలపాటి అచ్చుత రామరాజు, కార్యదర్శిగా గడ్డం జాన్, కోశాధికారిగా ఆవుల రత్తయ్య, సభ్యులుగా మీరావలి, కోట వెంకట సుబ్బారావు, కొమెర శ్రీనివాసరావు, వేళ్ల వసుందర ఎంపికయ్యారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మార్టూరు, మార్చి 2: మార్టూరులోని సుగాలి కాలనీకి సమీపంలో గోశాలకు వెళ్లే రహదారిలో నేల బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం మార్టూరు పోలీసులు బయటకు తీశారు. స్థానిక బలరాం కాలనీకి చెందిన అంజయ్య అనే వ్యక్తికి చెందిన పొలంలోని నేల బావిలో మృతదేహాన్ని మేకల కాపరులు ఉదయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని బయటకు తీయించారు. నెలరోజుల క్రితం అతను బావిలో పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వీఆర్వో సమక్షంలో శవ పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు ఏఎస్ఐ బాషా తెలిపారు.

విద్యార్థినులు కష్టపడి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

అద్దంకిటౌన్, మార్చి 2: విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈవో-2 బి. సుధాకరరావు అన్నారు. శనివారం శ్రీప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు వీడ్కోలు సభ ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సుధాకరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో కేఆర్‌కే విద్యార్థుల ఎంపిక

అద్దంకిటౌన్, మార్చి 2: ఒంగోలులోని ప్రభుత్వ మహిళ కళాశాలలో ఫిబ్రవరి 27న జరిగిన మెగా జాబ్ మేళాలో అద్దంకిలోని కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు తెలిపారు. మొత్తం 46 మంది విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనగా వివిధ కంపెనీలకు 15 మంది ఎంపికయ్యారు. శనివారం ఎంపికైన విద్యార్థుల వివరాలు రాగా, ఆయా విభాగాల విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు జేకేసీ కోఆర్డినేటర్ ఎన్.షర్మిలారాణి, ఏ.శి ఖామణి, షేక్ మస్తాన్‌వలి, అధ్యాపకులు అశోక్, గంగయ్య, రమేష్ తదితరులు పాల్గొని అభినందించారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

వేటపాలెం(చీరాల), మార్చి 2: ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డేలో భాగంగా ప్రత్యేక కార్యాచరణతో పోలీస్‌లు పనిచేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. విధుల్లో ఉన్నపుడు వాహన చోదకులు పూర్తిస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి చెప్పారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం


చీరాలటౌన్, మార్చి 2: చీరాల అసెంబ్లీ టికెట్ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే కేటాయించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో సామాజిక స్పృహ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అధికశాతం మంది బీసీలు ఉన్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళిత క్రైస్తవులు, ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. చట్ట సభల్లో వారికి సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఐక్యమత్యంతో పోరాడి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బీరక సురేంద్ర, అవ్వారు ముసలయ్య దామర్ల శ్రీకృష్ణ, మాచర్ల మోహన్‌రావు, గోసాల ఆశీర్వాదం, జూలియన్, చుండూరి వాసు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, దార్ల శాస్త్రి, బాబురావు, గుమ్మడి ఏసురత్నం, మోహన్‌కుమార్‌ధర్మ, మొగిలి కార్తీక్, జిలానీ, రవి, బుల్లిబాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక


మార్టూరు, మార్చి 2: మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో స్థానిక నేతాజీ నగర్‌కు చెందిన అద్దేటి అనిల్ కుమార్, నాగండ్ల తిరుమల పార్టీలో చేరారు. వారికి ఏలూరి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కన్నెగంటి శ్రీనివాసరావు, కామినేని జనార్ధన్, షేక్ ఫరూక్, పోలూరి సింగయ్య, జాష్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. యద్దనపూడి మండలం పూనూరు ఎస్సీ కాలనీకి చెందిన వంకాయలపాటి రాజేష్, గుంటి అశోక్ టీడీపీలో చేరారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టుకి తీవ్రగాయాలు

మార్టూరు, మార్చి 2: మార్టూరు సెంటర్లో పెట్రోలు బంకు ఎదురుగా జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం ద్విచక్రవాహనాన్ని టాటా ఏసీ వాహనం ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన గుంజి గంగ రాజు ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం మార్టూరు వచ్చి తిరిగి వెళుతున్నాడు. ఈక్రమంలో వెనుక నుండి వాహనం ఢీకొట్టడంతో గంగరాజు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో నరసరావుపేటలోని ప్రయివేటు ఆస్పత్రి కి తరలించారు.







వీపీఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన సభలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు, ప్రసంగిస్తున్న నారా చంద్రబాబు నాయుడు

ఉరకలెత్తిన ఉత్సాహం!

ఓ వైపు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మరోవైపు మిత్రపక్షం జనసేన సైనికులు.. ఇంకోవైపు వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు తరలివచ్చిన నాయకులు, వారి అనుచరులతో శనివారం గొలగమూడి ప్రాంతం పోటెత్తిపోయింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ కిటకిటలాడింది. కొత్త నాయకుల చేరికలు, పాత కార్యకర్తల కేరింతల నడుమ టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఉత్సాహంగా కనిపించారు. ఆవేశంగా ప్రసంగించారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతుల వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు. ఇప్పటికే ముగ్గురు గొప్ప నాయకులు ఆనం, శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిల చేరికతో బలంగా ఉన్న నెల్లూరులో చివరి బ్రహ్మాస్త్రంలా వీపీఆర్, ఆయన వర్గీయుల చేరికతో ఇక తిరుగు ఉండదన్నారు. ఆనందంగా, ఆవేశంగా, అర్థవంతంగా చలోక్తులతో సాగిన చంద్రబాబు ప్రసంగం ప్రజలను ఆకట్టుకొంది. కొత్త చేరికలతో ఊరూరా వైసీపీ ఓటు బ్యాంకు చీలిందనే విశ్లేషణలు ఊపందుకున్నాయి.

- చంద్రబాబు సభకు పోటెత్తిన జనం
- రక్తికట్టించిన చేరికల కార్యక్రమం
- అన్నీ గెలిచి చరిత్ర సృష్టించాలని అధినేత పిలుపు
- వీపీఆర్ వర్గం చేరికలతో టీడీపీలో జోష్

నెల్లూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి/సిటీ) : ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో 5 ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేశానన్నారు. ఏ ఎన్నికల్లో లేనివిధంగా ఈసారి అన్ని కోణాల్లో ఆలోచించి కట్టుదిట్టంగా అభ్యర్థులను ఎంపిక చేశానన్నారు. చివరికి వీపీఆర్‌ను పార్టీలో తీసుకోవడానికి ముందు ఆయన గురించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నానని అన్నారు. ఆయన డబ్బు కోసం రాజకీయాల్లో రాలేదు.. సేవ కోసం వచ్చారనే అభిప్రాయమే వ్యక్తమయ్యిందన్నారు. డిప్యూటీ స్పీకర్ రూప్‌కుమార్ సమర్థవంతమైన నాయకుడని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.



చంద్రబాబుకు శ్రీవారి విగ్రహాన్ని అందజేస్తున్న వేమిరెడ్డి దంపతులు



సభా ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన చంద్రబాబు, పక్కన టీడీపీ ముఖ్యనాయకులు

● విజయసాయిని సాగనంపండి

తెలుగుదేశం వీపీఆర్‌ను నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడానికి ముందే వైసీపీ తన అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ప్రకటించిందని చంద్రబాబు అన్నారు. విశాఖను దోచుకుతిన్న విజయసాయిని ఇప్పుడు నెల్లూరు మీదకు పంపారన్నారు. అవినీతిపరుడైన విజయసాయి చివరి వరకు అభ్యర్థిగా ఉంటారో లేదో తెలియదని, ఒకవేళ ఉంటే చిత్తుచిత్తుగా ఓడించాలని చంద్రబాబు ప్రజలను కోరారు.

● 11 గెలిచి చరిత్ర సృష్టించండి

'నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం బలంగా ఉంది. దానికి తోడు ఇటీవల వైసీపీ నుంచి కోటంరెడ్డి శ్రీధర్, ఆనం రామనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డిలు చేరడంతో ఇంకా బలపడింది. చివరి అస్త్రంగా వీపీఆర్ చేరారు. నెల్లూరు జిల్లాలో ఇక పార్టీకి తిరుగులేదు" అని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 11కు 11 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను సునాయాసంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు రాజకీయ చైతన్యం కలిగిన జిల్లా అని, ఇక్కడ జరిగే రాజకీయ పరిణామాలు రాష్ట్ర భవిష్యత్ పరిణామాలను తెలియజేస్తాయన్నారు.



యూటీఎఫ్ నాయకుల వినతి

● ఊరూరా చీలనున్న వైసీపీ ఓటు బ్యాంకు

వీపీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వందలాది మంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. ఇటు కందుకూరు నుంచి అటు సూళ్లూరుపేట వరకు మున్సిపాలిటీలు, మండల, పంచాయతీల స్థాయిలో ప్రజలను ప్రభావితం చేయగలిగిన వారంతా సైకిల్ ఎక్కారు. వీరి చేరికతో టీడీపీకి రెండు రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. టీడీపీ ఖాతాలోకి అదనపు ఓట్లు జమ కావడంతోపాటు ఇప్పటివరకు నాయకత్వమే లేని గ్రామాలు, పట్టణాల్లో టీడీపీకి పట్టు దొరికినట్లు అయ్యింది. అదే సమయంలో దాదాపుగా అన్ని మండలాల నుంచి వైసీపీ నాయకులు వలసొచ్చి టీడీపీలో చేరడంతో దాదాపుగా ఊరూరా వైసీపీ ఓటు బ్యాంకులో చీలిక అనివార్యంగా కనిపిస్తోంది.



తమ్ముళ్లకు అభివాదం చేస్తూ..

మంచి టీమ్ సెట్ అయ్యింది!

- పాత, కొత్త కలిసి పని చేయండి
- అన్ని సీట్లు గెలవాలి. అందరికీ న్యాయం చేస్తా
- పార్టీ నాయకులకు చంద్రబాబు భరోసా

నెల్లూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : గతంలో ఎప్పుడూ లేనంత గొప్పగా నెల్లూరు జిల్లాలో మంచి టీమ్ ఫాం అయ్యిందని, అన్ని సీట్లు గెలిచి తీరాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకులను చంద్రబాబు ఆదేశించారు. సభ అనంతరం కొంతసేపు బస్సులో జిల్లా నాయకులతో చంద్రబాబు మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో అభ్యర్థులు, నాయకుల కూర్పు పట్ల సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు. వైసీపీ నుంచి మంచి పేరున్న బలమైన నాయకులు టీడీపీలోకి రావడం మంచి పరిణామమని అన్నారు. ఇప్పుడు అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వం ఉందని, పాత కొత్త నాయకులంతా కలిసి పని చేయాలని సూచించారు. జనసేన, వైసీపీ నుంచి వచ్చిన కొత్త వారిని కలుపుకొని ముందుకు వెళ్లలన్నారు. మీ భవిష్యత్తు పట్ల ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికి తప్పక న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వీపీఆర్, నియోజకవర్గ ఇన్‌చార్జులు కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పాశిం సునీల్, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కాకర్ల సురేష్, నెలవల సుబ్రహ్మణ్యం, పనబాక లక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చా



దేవుని కృపతో నాకు సాధ్యమైన మేర ప్రజలకు సేవ చేస్తున్నా. మరింత ఎక్కువగా ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయాల్లోకి రావాలని కొంత మంది చేసిన సూచనల మేరకు రాజకీయాల్లోకి వచ్చాను. ఇప్పుడు టీడీపీ అభ్యర్థిగా నెల్లూరు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్నా. ప్రజల మద్దతు, ఆశీర్వాదాలు నాకు కావాలి. అందరూ మద్దతు ఇచ్చి గెలిపిస్తే వ్యక్తిగతంగా నా వంతు సేవ చేయడంతోపాటు ఎంపీగా పార్లమెంట్‌లో పోరాడి ఈ ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా.

\- వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

నేటి నుంచి పల్స్‌పోలియో



పోలియో మహమ్మారిని శాశ్వతంగా పారద్రోలేందుకు ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం ఈ ఆదివారం నుంచి జరగనుంది. జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వైద్య సిబ్బంది పోలియో చుక్కల మందు వేస్తారు. ఏ చిన్నారీ ఆ వ్యాధి బారిన పడకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం రెండు దశాబ్దాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరగబోయేది 54వ కార్యక్రమం.

- 2.93 లక్షల మంది చిన్నారుల గుర్తింపు
- 2,396 పోలియో బూత్‌లు
- 9924 మందికిపైగా సిబ్బంది

నెల్లూరు (వైద్యం), మార్చి 2 : జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు వయసున్న చిన్నారులు మొత్తం 2,93,536 మందికి పోలియో చుక్కలు వేయాలని అధికారులు గుర్తించారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 1,87,706 మంది, పట్టణ ప్రాంతాల్లో 1,05,830 మంది చిన్నారులు ఉన్నారు. వారిలో 7038 మంది పోలియో బారినపడే అవకాశమున్న నిర్ధారించారు. జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్య శాఖకు 3,03,940 డోసుల వాక్సిన్ వచ్చింది. కావలి, జొన్నవాడ, కలిగిరి, ఉదయ గిరి, కొడవలూరు, మహిమలూరు వింజమూరులో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా అన్ని బూత్‌లకు చుక్కల మందు పంపిణీ చేస్తున్నారు. 'పల్స్ పోలియో' కోసం 2396 బూత్‌లను ఏర్పాటు చేశారు. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 1964, పట్టణ ప్రాంతాల్లో 432 అందుబాటులో ఉంచారు. జిల్లాకు వలస వచ్చే కూలీలు, ఇతర జిల్లాల నుంచి వచ్చే సంచార జీవుల పిల్లలకు ప్రత్యేకంగా పోలియో చుక్కలు వేసేందుకు వాహనా లను సిద్ధం చేశారు. వీరి కోసం 65 మొబైల్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇక, రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్లలో ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు కూడా 85 ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 9924 మంది సిబ్బందికి విధులు కేటాయించారు. ఒక్కొక్క బూత్‌లో నలు గురు ఉండి పోలియో చుక్కలు వేస్తారు. బూత్‌ల పర్యవేక్షణకు 249 మంది రూట్ సూపర్ వైజర్లను, పర్యవేక్షణకు ప్రోగ్రాం అధికారులను నియమించారు. పల్స్ పోలియో నిర్వహణకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రూ.37,82,465ను జిల్లాకు కేటాయించింది. ఈ మొత్తాన్ని సిబ్బంది గౌరవ వేతనం, ప్రచారం, నిర్వహణ ఖర్చులకు వినియోగించనున్నారు. పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఏదైనా కారణంతో ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు 4,5,6 తేదీలలో వారి నివాసాలకు వెళ్లి వ్యాక్సిన్ వేస్తారు.

అన్ని ఏర్పాట్లు చేశాం

పల్స్‌పోలియోకు అన్ని ఏర్పాట్లు చేశాము. ఆదివారం ఉదయం 6.30 గంట లకే కేటాయిం చిన బూత్‌లకు సిబ్బంది చేరుకుని సాయంత్రం ఆరు గంటల వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు. పోలియో బూత్‌లకు రాలేని చిన్నారుల కోసం ఇంటింటికి వెళ్లి వ్యాక్సిన్ వేస్తారు. హైరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యే క బృందాలు సేవలు అందిస్తాయి. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.

\- డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి



పల్స్‌పోలియో ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు...



పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నగరంలో ర్యాలీ

పల్స్‌పోలియో ప్రచార ర్యాలీ శనివారం నెల్లూరు నగరంలో జరిగింది. గాంధీబొమ్మ నుంచి వీఆర్సీ కూడలి వరకు జరిగిన ఈ ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ, డీఐవో డాక్టర్ సెరీనాకుమారి, శాఖవరపు వేణుగోపాల్, రోటరీక్లబ్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, పల్స్‌పోలియో కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ కలెక్టర్ హరినారాయణన్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



ఉదయగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



సంగంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఉదయగిరి రూరల్, మార్చి 2: మండలంలో ఆది, సోమ, మం గళవారాల్లో నిర్వహించే పల్స్‌పో లియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యఆరోగ్య సిబ్బంది శనివారం పట్టణ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శివకల్పన మాట్లాడారు. తల్లిదం డ్రులు 0-5 ఏళ్లలోపు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయిం చాలని కోరారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

సంగం: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బం ది పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫ్లెక్సీలు చేత పట్టి వైద్యశాల నుం చి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లింగసముద్రం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రమేష్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 3014 మంది 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు.

కలిగిరి : మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి బిజ్జం గీతారెడ్డి తెలిపారు. మొత్తం 68 పోలియో కేంద్రాల ద్వారా 240 మంది సిబ్బంది పాల్గొని 4,275 మంది చిన్నారులకు పోలియోచుక్కలు వేస్తారన్నారు.

'ఎయిడెడ్'లో ప్రవేశానికి దరఖాస్తు

ఆత్మకూరు, మార్చి 2: మండంలోని ప్రైవేట్ ఎయి డెడ్ పాఠశాలల్లో 2024-25లో ఉచితంగా చేరేందుకు దర ఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి నజీర్‌బాషా తెలిపారు. ఈ నెల 14లోపు ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పట్టాల పంపిణీ

ఉదయగిరి: స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం అ ర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల భూ హక్కు పత్రాలను తహసీల్దారు నెహ్రూబాబు, సర్పంచ్ పావులూరి సామ్రాజ్యంలు అందజే శారు. పట్టణంలోని మూడు సచివాలయాల పరిధిలో 320మందికి ఈ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ సభ్యురాలు పెదమస్తానీ, ఉప సర్పంచ్ ముర్తుజా హుసేన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఆత్మకూరు, మార్చి 2: పట్టణం లోని 5వార్డు జేఆర్‌పేటలోని ఇమ్మడి జనార్దన్, 19వ వార్డులోని కొత్త ఆదెమ్మ, 19వార్డు ము స్లింవీధికి చెందిన ఖాజారంతుల్లా మృతుల కుటుంబసభ్యులను శనివారం సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబా నికి రూ.10వేలు చొప్పున అందజేశారు. కష్ట కాలంలో ఆర్థికసాయం అందజేసిన కంచి పర మేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఎస్ పేట పంచాయతీకి ఫ్రీజర్ వితరణ

ఏఎస్ పేట: ఏఎస్ పేట పంచాయతీకి సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పర మేశ్వరరెడ్డి శనివారం ఫ్రీజర్ (శవపేటిక)ను అందజేశారు. గ్రామ సర్పంచు భర్త షేక్‌జిలానీ బాషా ఆయనకు శాలువాతో సన్మానించారు. ఆత్మకూరులో వైకుంఠ రథం అందుబాటులో ఉందని, అవసరమైన వారు సమాచారం ఇవ్వాలన్నారు. హిందూ శ్మశానికి బోరు, షెడ్డు అవసరమని గ్రామస్థులు తెలుగా త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కుడుముల సుధాకర్‌రెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు.

'సూర్య ఘర్ ముఫ్త్‌బిజిలీ'ని సద్వినియోగం చేసుకోండి

ఉదయగిరి రూరల్, మార్చి 2: ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్‌బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి సబ్ డివిజన్ తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ వేగూరు సాయి కృష్ణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద కేంద్రం ప్రతి ఇంటికి 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనుందని అవసరమైన సోలార్ ప్యానల్స్ కోసం పోస్టాఫీసులు, బ్రాంచ్ పోస్టాఫీసుల్లో లబ్ధిదారులు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 2కిలోవాట్ల సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్స్ రూ.55 నుంచి రూ.65వేల వరకు అంచనా వ్యయం ఉంటుందని కేంద్రం రూ.30వేల రాయితీ కల్పిస్తుందన్నారు. సోలార్ ప్యానల్స్‌ను రాయితీతో పొందాలనుకునే వారు సమీప పోస్టాఫీసులను సంప్రదించాలన్నారు.

గురుకుల పాఠశాలలో సరస్వతీ పూజ

ఉదయగిరి రూరల్, మార్చి 2: గండిపాళెం బాలుర గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు శనివారం సరస్వతిదేవి పూజ నిర్వహించారు. ఈ ఏడాది జరిగే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులు వేడుకున్నారు. ప్రిన్సిపాల్ పుష్పరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం

● మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

కందుకూరు, మార్చి 2: కందుకూరు పోలీసు అధికారులు తమ బాధ్యతలు మరిచి వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేయడంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ సమన్వయకర్తగా కందుకూరు వచ్చిన బుర్రాను పోలీసు అధికారులంతా ఏ హోదాలో కలిశారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసు అధికారుల తీరును కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నేతి మహేశ్వరరావు ఓ ప్రకటనలో ఖండించారు. ఒక పార్టీకి సమన్వయకర్తగా వచ్చిన వ్యక్తిని ఎన్నికల సమయంలో పోలీసు అధికారులంతా వెళ్లి వరుసగా పుష్పగుచ్ఛాలు అందజేసి రావడం ఎలాంటి సంకేతాలు ఇస్తుందో పోలీసు అధికారులు సమాధానం చెప్పాలన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

చిట్రగుంట, మార్చి 2: బోగోలు మండలం కప్పరాళ్లతిప్పలోని జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు, సంస్కృత పరీక్షలు శనివారం ప్రశాంతగా జరిగాయి. 102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఒక్కరు గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కావలి రూరల్ సీఐ నాగభూషణం, ఏఎస్సై సుధాకర్‌రెడ్డిలు బందోబస్తును పరిశీలించారు.

సంగం: స్థానిక బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలలో శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సర తెలు గు పరీక్ష ప్రారంభమ య్యాయి. పరీక్షా కేంద్రం లో 210 మంది విద్యార్థుల్లో 201మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీతారామపురం: స్థానిక ఏపీ ఆదర్శ పాఠశాల కేంద్రంలో ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. కేంద్రంలోకి హాల్ టిక్కెట్లు కలిగిన విద్యార్థులను మాత్రమే ఎస్‌ఐ అనూష ఆధ్వర్యంలోని పోలీసులు అనుమతించారు. 118 మంది విద్యార్థుల్లో 112మంది పరీక్షకు హాజరైనట్లు పరీక్షల డిపార్ట్మెంట్ చీఫ్ ముజీబుర్ రెహమాన్ తెలిపారు.



సీతారామపురంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

పబ్బులేటిపల్లి సచివాలయం తనిఖీ

సీతారామపురం: సచి వాలయ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిస రి గా ఉండాలని ఎంపీడీవో అబ్దుల్‌కలాం ఆజాద్ సూ చించారు. శనివారం అయ న పబ్బులేటిపల్లి సచివాల యాలన్ని తనిఖీ చేసి మాట్లా డారు. సిబ్బంది ప్రజలకు ని త్యం అందు బాటులో ఉండి మెరుగైన సేవలందిం చాలన్నారు. విధిగా సమయపాలన పాటిం చాలని, ప్రతి రోజు మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమం చేపట్టాలన్నారు. రిజిష్టర్లు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ బాలినేని ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న ఎంపీడీవో అబ్దుల్‌కలాం ఆజాద్

ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి

వరికుంటపాడు: టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి జనసైనికులు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని జనసేన మండ లాధ్యక్షుడు పఠాన్ నాయబ్ రసూల్ కోరారు. శనివారం స్థానిక వసతిగృహం సమీపంలో నిర్వహించిన ఆత్మీ య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోను విస్తృ తంగా ప్రచారం చేపట్టి నియోజకవర్గంలో సైకిల్ గుర్తుకు ఓటు వేయించాలని సూచించారు. అనంతరం ఆయన్ను జనసైనికులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదగిరి ప్రభాకర్, మేడిద వెంకటేశ్వర్లు, గోసు కొండయ్య, బక్కా ఎలిషా, నిఖిల్, కార్తిక్, కేశవరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయబ్‌రసూల్

విజయ గణపతికి ప్రత్యేక పూజలు

చిట్రగుంట, మార్చి 2: బోగోలు మేజర్ పంచాయతీలో వెలసి ఉన్న విజయగణపతి స్వామికి ఆలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకలు భక్తులకు మధ్యాహ్నం అన్న సంతర్పణ చేశారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి భారీగా వలసలు



కావలి : టీడీపీలో చేరిన కావలి వైసీపీ నేతలు



చంద్రబాబుతో చెంచలబాబు



చిట్రగుంట : నెల్లూరుకు తరలిన తెలుగుతమ్ముళ్లు

కావలి, మార్చి 2: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నా యుడు సమక్షంలో శనివారం నెల్లూరులో వీపీఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కావలి వైసీపీ ముఖ్య నేత లు కొందరు టీడీపీలో చేరారు. వారికి చంద్ర బాబు నాయుడు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సమీప బంధువైన కేతిరెడ్డి రామకోటారెడ్డి తనయుడు కేతిరెడ్డి శశిధర్‌రెడ్డి వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పదవికి రాజీనామ చేసి తన అనుచరులతో టీడీపీలో చేరారు. అలాగే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో వైసీపీ వాణిజ్యవిభాగం కావలి పట్టణ అధ్యక్షుడు, మాజీ ఏఎంసీ డైరెక్టర్, వైశ్యప్రముఖుడు తిరువీధి ప్రసాద్, కావలి పట్టణ 40వ వార్డు వైసీపీ కన్వీనర్, జండాచెట్టు అహెలే సున్నత్ మసీదు ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ అన్సర్, గౌరవరం మాజీ ఎంపీటీసీ సురే జయశ్రీ, వైసీపీ నాయకుడు సురే శ్రీనివాసులు రెడ్డి, కావలి పట్టణ 26వ వార్డు వైసీపీ నాయకుడు ఇస్క విక్రమరెడ్డిలు టీడీపీలో చేరారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న చేవూరి

జలదంకి : మండల వైసీపీ మాజీ కన్వీనర్, రాజ్యసభ మాజీ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అనుచరుడు చేవూరి జనార్దన్‌రెడ్డి పలువురి వైసీపీ నాయకులతో కలసి నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు చంద్రిబాబు పసుపు కండువా వేసి ఆహ్వానించారు. చేవూరి సతీమణి సులోచనమ్మ మండలంలోని సోమవరప్పాడు సర్పంచుగా ఉన్నారు. త్వరలో తన అనుచరులతో కలసి పార్టీలోకి ఆహ్వానిస్తామని చేవూరి తెలిపారు. ఇదిలాఉండగా చంద్రబాబు నెల్లూరు పర్యటనకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు.

అనంతసాగరం : మండలంలోని పాతాళపల్లి సర్పంచు బిజివేముల ఓబుల్ రెడ్డి నెల్లూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన ని చెప్పారు.

పార్టీ కోసం నేను సైతం..

కందుకూరు: తెలుగుదేశం పార్టీ కోసం నేను సైతం అంటూ ఓ సాధారణ కార్యకర్త పలుకూరు గ్రామానికి చెందిన గట్టమనేని అశోక్ నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబును కలసి రూ.15వేలు విరాళం అందజేశారు.

నెల్లూరుకు తరలిన టీడీపీ శ్రేణులు

ఉదయగిరి రూరల్: నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్‌హాల్‌లో శనివారం జరిగిన చంద్రబాబునాయుడు కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఎనిమిది మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు.

● రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కష్టించి పని చేయండి.. నీ రాజకీయ భవిష్యత్తుకు తాను భరోసా కల్పిస్తానని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు హామీ ఇచ్చినట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ తెలిపారు. శనివారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి హాజ రైన చంద్రబాబును హెలీప్యాడ్ వద్ద చెంచలబాబు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

చిట్రగుంట : బోగోలు మండలంలోని పలు పంచాయతీలకు చెందిన టీడీపీ శ్రేణులు నెల్లూరులో శనివారం జరిగిన టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడు సభకు తరలి వెళ్లారు. కావలి నియోజకవర్గ నేతలు కావ్యకృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు పిలుపు మేరకు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో తరలివెళ్లిన వారిలో జిల్లా నేతలు కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, కాండ్ర రఘురామ్ నాయుడు, ఎల్.సుధీర్‌బాబు, ఏ.ఆదిశేషయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మహీధరరెడ్డితో విజయసాయి రెడ్డి భేటీ

కందుకూరు, మార్చి 2: వైసీపీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి శనివారం సాయంత్రం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డితో భేటీ అయ్యారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి, మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ తదితరులతో కలిసి మాచవరంలోని మహీధరరెడ్డి నివాసానికి చేరుకుని గంటకు పైగా చర్చలు జరిపారు. కొంత సమయం ఆయనతో ఏకాంతంగానూ చర్చలు జరిపారు.

'పది' ర్యాంకర్లకు బహుమతులు

కావలిటౌన్, మార్చి 2: రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు తన బీఎమ్మార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు సమకూర్చారు. శనివారం విశ్వోదయ బాలురోన్నత పాఠశాలలో ప్రతి ఏడాదిలాగే బీఎమ్మార్ సతీమణి మంజుల పేరుతో గత ఏడాది పదో తరగతిలో ప్రథమ స్థానం పొందిన మహేష్‌కు రూ.7వేలు, ద్వితీయ స్థానం పొందిన సుమంత్‌కు రూ.3 వేలు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ విజయశంకర్‌రెడ్డి, ఎంఈవో 1 గోవిందయ్యల చేతుల మీదుగా అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాథ్‌చౌదరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సీ.శారద, ట్రస్ట్ ప్రతినిధులు సుధాకర్, ఖాదర్‌బాషా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

'డీఎస్‌ఆర్'లో ఉచిత విద్యకు ప్రవేశ పరీక్ష

అల్లూరు, మార్చి 2 : మండలంలోని ఇందుపూరు కాలువ సమీపంలో ఉన్న దేవిరెడ్డి శారదా చారిటబుల్ ట్రస్ట్‌లో పేద విద్యార్థులకు ఉచిత విద్యకోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అడ్మిన్ మేనేజరు అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు పరిసర ప్రాంతాల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఆదివారం ఉదయం 8.30 గంటలకు, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఈనెల 10న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు ప్రతీ విద్యార్థి ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు.

పేదలకు బిర్యానీ పొట్లాల పంపిణీ

కావలి రూరల్, మార్చి 2: పోలీస్ కానిస్టేబుల్ మురళి, అనీల దంపతుల కుమార్తె ఓన్షితా పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని ఆముదాలదిన్నె గిరిజనకాలనీలోని పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా, లోక్ అదాలత్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి, సంస్థ సభ్యులు చేవూరి ప్రభయ్య, షేక్ జమీర్, సయ్యద్ నౌషాద్, అలీ, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కలిగిరి, మార్చి 2: కలిగిరి పంచాయతీ పరిధిలోని ఎర్రతోట ప్రాంతంలో నివసిస్తున్న పేదకుటుంబానికి చెందిన వంగపాటి చిన్నమ్మ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కలిగిరి ఉపసర్పంచు పాలూరు కొండారెడ్డి, పాలూరి మాలకొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపతి శ్రీనివాసులురెడ్డి, కుట్టుబోయిన పవన్ తదితరులు పాల్గొన్నారు.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లింగసముద్రం, మార్చి 2: మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ మహమ్మద్ హఫ్సార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 ఫీజు చెల్లించి పాఠశాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మోడల్ స్కూల్‌లో 5వ తరగతి సిలబస్‌తో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తామని తెలిపారు.

పలేటివారిపాలెం : మండలంలోని చుండి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 3 నుంచి ఏప్రిల్ 12వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశన్ ఓ ప్రకటనలో తెలిపారు.

9వ వార్డులో ఇంటూరి సతీమణి ప్రచారం

కందుకూరు, మార్చి 2: పట్టణంలోని 9వ వార్డులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే టీడీపీ, జనసేన ప్రభుత్వంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే శనివారం సాయంత్రం ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 31వ వార్డు పరిధిలోని ఐఎస్ రావు నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, చెన్నారెడ్డి నరసమ్మ, దూదిపల్లి అఖిల, చదలవాడ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

గ్రామాల్లో 'బేటీ బచావో బేటీ పడావో'

చిట్రగుంట, మార్చి 2: బోగోలు మండలంలోని కొండబిట్రగుంట, కప్పరాళ్లతిప్ప గ్రామాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై చిరంజీవి కళాజాత బృందం రవితేజ, శారద, వరప్రసాద్ తదితర కళాకారులు బుర్రకథ, నృత్య ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముసునూరులో 'వలంటీర్లకు వందనం'

కావలిటౌన్, మార్చి 2: పట్టణంలోని ముసునూరులో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసంలో శనివారం పట్టణ, రూరల్ మండల వలంటీర్లకు వందన సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన వలంటీర్లను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



వలంటీర్లకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

పేదల ఇళ్ల దస్తావేజుల పంపిణీ

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పురపాలకసంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పేదలకు ఇళ్ల స్థలాల రిజిష్ట్రేషన్ దస్తావేజులను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్ కుమార్, వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సమావేశం

కలిగిరి, మార్చి 2: స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు ప్రధానమంత్రి మోదీ వ్యక్తిగతంగా రాసిన లేఖలను బీజేపీ కార్యకర్తల ద్వార అందించి వారి సూచనలు సలహాలు తీసుకొని యాప్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందనవనం ప్రభాకరరావు, చల్లా హనుమారెడ్డి, షాజహాన్, రమేష్‌రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కందుకూరు, మార్చి 2: వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నిధులకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు శనివారం బాధితులకు అందజేశారు. ఉలవపాడు మండలం రామాయపట్నంకు చెందిన రాసాని శ్యామలకు రూ.1.54 లక్షలు, లింగసముద్రం మండల కేంద్రానికి చెందిన షేక్ నసీమాకు రూ.1.2 లక్షలు సీఎం సహాయనిధి నుంచి మంజూరు కాగా ఆ చెక్కులను అందజేశారు.

మాలకొండ ఆదాయం రూ.9,29,220

వలేటివారిపాలెం, మార్చి 2 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తుల నుంచి రూ.9,29,220 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అష్టోత్తరం టికెట్‌లకు రూ.7,150, కుంకుమార్చనకు రూ.26,680, వివాహములకు రూ.9 వేలు, తలనీలాల సమర్పణకు రూ.29,700, వాహనపూజలకు రూ.3,020, ప్రత్యేకదర్శనానికి రూ.2,04,200, స్థలపురాణం పుస్తకాలు విక్రయం ద్వారా రూ.1,080, రూముఅద్దెలు రూ.33,960, కవర్లకు రూ.5,550, లడ్డూ ప్రసాదానికి రూ.2,03,010, అన్నదానానికి రూ.3,56,820, విరాళముల ద్వారా రూ.49,050 ఆదాయం లభించినట్లు తెలిపారు.

మున్సిపల్ వాణిజ్య సముదాయం ప్రారంభం

కందుకూరు, మార్చి 2: పట్టణంలోని రైతు బజారు సమీపంలో ఉన్న పాత లారీ స్టాండ్ స్థలంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కందుకూరు పట్టణం, రూరల్ మండల పరిధిలో జగనన్న లే అవుట్లలో నివాస స్థలాలు, గృహాలు అందజేసిన లబ్ధిదారులకు శనివారం హక్కు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధరరెడ్డి